



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 17 ఆగస్టు 2025

పేజీలు 13


# భీతిల్లిన పట్టుకేంద్రం



- ధర్మవరంలో ఐఎస్ఐ ఉగ్రజాడ
- పోలీసుల అదుపులో హోటల్లో వంటమనిషి నూర్ మహమ్మద్
- జైషే మహమ్మద్ వంటి 6 ఉగ్ర సంస్థలతో నిత్యం చాటింగ్
- నూరు మొహమ్మద్ ఇంటిలో సోదాలు
- శాటిలైట్ సెల్ ఫోన్, పలు సిమ్ లు కీలక ఆధారాలు లభ్యం?
- ఎప్పుడూ సెల్ ఫోన్లో మాట్లాడు తూనే ఉంటాడు... కుటుంబ సభ్యులు

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ఒకప్పుడు ఫ్యాక్షన్ కు ప్రతిరూపమైన ధర్మవరం గత కొన్నేళ్లుగా వాటికి దూరంగా శాంతియుత ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఒక్కసారిగా ధర్మవరంలో ఉగ్రజాడ బయటపడడంతో సత్య సాయి జిల్లా నే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఉలిక్కి పడే పరిస్థితి ఏర్పడింది. శ్రీ సత్యసాయిజిల్లా ధర్మవరం పట్టణం లోనికోటకు చెందిన నూర్ మహమ్మద్ ను పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకోవడం తో తీవ్ర సంచలనంగా మారింది. అయితే ఐదు రోజులు ముందుగానే అదుపులోకి తీసుకున్నప్పటికీ నేటికీ బయటకు తెలియకపోవడం విశేషం. ఉగ్రవాదిని ప్రేరేపితం చేయడంలో భాగంగా ఐ ఎస్ ఐ ఉగ్రవాద సంస్థలతో చేతులు కలిపినట్లు పోలీసుల విచారణలో తేలింది. పట్టణంలోని కాయగూరల మార్కెట్ సమీపంలో ఉన్న సల్మాన్ హోటల్లో వంట మనిషిగా పనిచేస్తూ ఐ ఎస్ ఐ తీవ్రవాద సంస్థలతో నిత్యం చాటింగ్ చేస్తూ ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు మళ్లించేందుకు తమ వంతు పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. శనివారం వేకువ జామునే అదుపులోకి తీసుకున్న నూర్మహమ్మద్ తో ఆయన స్వగృహానికి చేరుకున్న పోలీస్ యంత్రాంగం ఇంటిలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల సందర్భంగా



సాటిలైట్ సెల్ ఫోన్ పలుసిమ్ లతో పాటు పలు కీలక ఆధారాలు లభ్యమైనట్లు విశ్వసినీయ సమాచారం. నూర్ మహమ్మద్ వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్న తాడిపత్రి కి చెందిన ఓ మహిళను అదుపులోకి తీసుకొని వచ్చారిస్తే మరిన్ని ఆధారాలు లభించే అవకాశం ఉందని పోలీసు వర్గాలు పేర్కొంటున్నట్లు సమాచారం.

### పలు ఉగ్రవాద సంస్థలతో నిత్యం చాటింగ్..

ఇప్పటికే పలు ముస్లిం యువతను ఉగ్రవాద సంస్థలపై ఆకర్షించేలా చేయడంలో కీలక పాత్ర పోషించినట్లు సమాచారం.గతంలో కుటుంబాన్ని పోషించుకోలేని స్థితిలో ఉన్న నూర్ మహమ్మద్ ఇంటి నిర్మాణాన్ని చూస్తే అనుమానం కలుగక మానదు.

### భార్యతో నిత్యం తగువు..

ఉగ్రవాద సంస్థలతో చేతులు కలిపిన నూర్ మహమ్మద్ భార్యాబిడ్డలతో నిత్యం ఘర్షణ పడేవాడని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. నూర్ మహమ్మద్ కు భార్య సుమీయా, నలుగురు కుమారులు ఉన్నారు. హోటల్లో పనిచేస్తున్నప్పటికీ సెల్ ఫోన్ లో మాట్లాడుతూనే విధులు నిర్వహించే వాడని తెలిసింది. గత మూడేళ్లుగా భార్యతో నిత్యం ఘర్షణ పడటం తీవ్రంగా కొట్టడంతో ఇటీవల ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆయనలో మార్పు రాకపోవడంతో భర్తను వదిలేసి అక్కడే సమీపంలో పిల్లలతో కలిసి ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు రాత్రి 12 గంటలకు వస్తే ఉదయం 5 గంటలకు లేచి బయటకు వెళ్లిపోతారని ఆ సమయంలో ఏం చేస్తారో తనకేం తెలియదంటూ భార్య సుమియా పేర్కొన్నారు. కడప రాజంపేట ప్రాంతాలలో ఇటీవల 8 నెలల క్రితం జరిగిన ఇస్తామ కార్యక్రమాల ద్వారా ఉగ్రవాద సంస్థలతో కొందరు చేతులు కలిపినట్లు సమాచారం. ఆయా ఇస్తామాలలో కొందరు ఉగ్రవాదులు చేరి ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు మరల్చేందుకు తమదైన శైలిలో ప్రయత్నించి సఫలమైనట్లు సమాచారం.

### తాడిపత్రి మహిళను అదుపులోకి తీసుకుంటే మరింత సమాచారం?

నూర్ మహమ్మద్ చనువుగా ఉంటున్న తాడిపత్రి చెందిన ఆ మహిళను అదుపులోకి తీసుకొని విచారిస్తే మరింత సమాచారం దొరికే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

మిగతా 4లో






# ప్రశాంతి నిలయంలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆధ్యాత్మిత కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. శనివారం ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ సత్యసాయి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు గోకులం కు చెందిన ఆవులకు ప్రత్యేక అలంకరణలు చేసి సాయి కుల్వంత్ సభ మందిరం కు తీసుకువచ్చారు. శ్రీ సత్యసాయి ట్రస్టు సభ్యులు ఆర్జే రత్నాకర్, చక్రవర్తి తదితరులు గోవులకు పూజలు నిర్వహించి పాలు, ప్రసాదాలు అందజేశారు. శ్రీకృష్ణుని చిత్రపటాలను సాయి కుల్వంత్ సభ మందిరంలో ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కృష్ణ మందిరంగా మారింది. ప్రశాంతి నిలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించడానికి విశాఖపట్నం జిల్లాకు చెందిన శ్రీ సత్యసాయి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి పూజలు నిర్వహించారు.



## తుంగభద్ర గేట్ల మరమ్మతుల్లో నిర్లక్ష్యం వీడాలి

### – ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: మూడు రాష్ట్రాల ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించే తుంగభద్ర డ్యాం గేట్ల మరమ్మతుల చేపట్టడంలో ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి వీడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాల పర్యవేక్షణ లోపం కారణంగా గత ఏడాది టిబి డ్యాం గేటు దెబ్బతినడం జరిగిందన్నారు. కన్నయ్య నాయుడు లాంటి ఇంజనీర్ల సలహాతో సకాలంలో గేటు మరమ్మతులు చేశారని, ఈ ఏడాది మరో 8 గేట్లు దెబ్బతిన్నాయని పత్రికల్లో రావడం బాధాకరమన్నారు. తుంగభద్ర డ్యాం కి ఎగువన కురుస్తున్న వర్షాలకు వరద ఎక్కువగా వస్తుందని, దీనములంగా డ్యాం పూర్తి స్థాయిలో నిండిపోతుందన్నారు. ఐతే 103 టీఎంసీ లు నిల్వ చేయాల్సిన డ్యాం కేవలం 80 టీఎంసీ ల నీటిని నిల్వ చేసే అవకాశం ఉందని ఇంజనీర్లు చెప్తున్నారు. 1953లో బిగించిన డ్యాం గేట్లు నేటికి మార్చకపోవడంతోనే నేటి దుస్థితికి కారణమని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు నిధులు వెచ్చించి గేట్లు పూర్తి స్థాయిలో మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. సాధ్యం కాని బనకచర్ల ,పోలవరం అనుసంధానం పై దృష్టి పెట్టే ముఖ్యమంత్రి చంద్రబాబు గేట్ల మరమ్మతులపై దృష్టి పెట్టాలని ఆయన హితవు పలికారు.

## ఘనంగా కృష్ణ జన్మాష్టమి వేడుకలు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలో శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. శ్రీ కృష్ణుని విగ్రహానికి అర్చకుల ద్వారా ప్రత్యేక విశేష పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపి, వెన్నతో ప్రత్యేక అలంకరణ చేసి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం గావించారు. శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని స్వామి వారికి వివిధ రకాలుగా పూజలు నిర్వహించారు. పట్టణంలో శ్రీ కృష్ణుని దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని మహిళలు, భక్తులతో పాటు కళ్యాణదుర్గం పరిసర ప్రాంతాల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పాతూరు శ్రీ ఆంజ నేయస్వామికి ప్రత్యేక పూజలు



లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని పాతూరు శ్రీ ఆంజ నేయస్వామి దేవా లయంలో ప్రత్యేక అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణమాసం నాల్గవ శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించారు. తమ కోరికలు నెరవేరాలని అన్న దాన ప్రసాదం 800 పైన భక్తులు ఆ యొక్క అన్న ప్రసాదం స్వీకరించినట్లు ఆలయ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు యాదవ సోదరులు మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.యాదవ వీధి నుంచి వెన్న కుండను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆత్మ రామాలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుని విగ్రహం వద్ద ఉంచి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలియజేశారు. చిన్నారులు గోపిక,కృష్ణుల వేషధారణలు చాలా ఆకట్టుకున్నాయి. .పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తాదులకు తీర్థప్రసాదాలతో పాటు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శింగనమల పురవీధులలో శ్రీకృష్ణుని విగ్రహం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదవ లు ,ప్రజలు పాల్గొన్నారు.

## నీలకంఠాపురం దేవస్థానంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



మడకశిర,, మేజర్ న్యూస్:మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామంలో శనివారం శ్రీకృష్ణ జన్మష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా ఆలయ అర్చకు లు, గ్రామ స్తులు శ్రీకృష్ణ మందిరం లో మూలవిరాట్‌ని వివిధ రకాల పుష్పాలతో అత్యంత సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఆలయప్రాంగణంలో నిర్వహించిన ఉట్టికొట్టు కార్యక్రమంలో భక్తులు ఆనందోత్సహాల మధ్య పాల్గొన్నారు.ఈ వేడుకలలో 40 మంది చిన్నారులు పాల్గొని బాలకృష్ణుడు, గోపికల వేషధారణలతో ప్రదర్శించారు. అనంతరం బాలకృష్ణుడు, గోపికల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామస్థులు, మహిళలు, భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శుద్ధమైన నీటితో ఆరోగ్యవంతమైన సమాజం

### – త్రివేణి సత్యకుమార్ యాదవ్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : స్వచ్ఛమైన తాగునీటి సేవనం వలన ఆరోగ్య వంతమైన జీవనం, సమాజం లభిస్తుం దని, ప్రజా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా విరివిగా ప్రభుత్వం శుద్ధ జల కేంద్రాల ఏర్పాటు చేస్తోందని, అందులో భాగంగా మండల పరిధిలోని పైపేడులో ఉచిత శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పా టు చేయడం ఆనం దంగా ఉందని రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సతీమణి త్రివేణి తెలిపారు . మండల పరిధిలోని మారుమూల గ్రామ మైన పైపేడులో సుమారు 500 మంది జీవనం సాగిస్తున్నా రని, సరియైన తాగు నీటి సౌకర్యం లేక కలుషిత నీరు సేవిస్తూ అనారోగ్యాలకు గురి అవుతున్నట్లు స్థాని కులు మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకురాగా, మంత్రి ఆదేశాల మేరకు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా హిందు స్థాన్ కోకోకోలా బేవ రేజ్ సంస్థ ఆర్థిక సాయంతో శుద్ధిజల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని త్రివేణి తెలిపారు. గతంలో పైపేడు చుట్టుపక్కల గ్రామ ప్రజలు సక్రమం గా తాగునీరు అందక ఇబ్బందులు గురి అయ్యారని, గచ్ఛంత్రం లేని పరిస్థితులలో వ్యవసాయ భావలపై ఆధారపడే పరిస్థితి నెలకొని ఉండేద న్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రం ద్వారా పైపేడు గ్రామం



తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు శుద్ధ జల నీరు లభిస్తుంద న్నారు. తద్వారా గ్రామీణులపై ఆర్థిక భారం తొలగడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన సత్య కుమార్ యాదవ్ సతీమణిని గ్రామస్తులు ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, మండల ఉపాధ్యక్షులు వెంకట రెడ్డి, వెంకటకృష్ణ, ఎంపీటీసీ మంజునాథ్, పదరాలపల్లి సర్పంచ్ నాగభూషణ, గంగాధర రెడ్డి, సోమల ప్రకాష్, పలువురు కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రేపు శివుడు విగ్రహం ప్రారంభోత్సవం

### – ప్రారంభించనున్న మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని అనంతపురం రోడ్డు ఫ్లైఓవర్ వద్ద ఉన్న శివుడి విగ్రహాన్ని రేపు సోమవారం ఉ 9గం లకు మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రారంభించినట్లు జేసీ కార్యాలయ వర్గాలు వెల్లడించాయి .కావున ఈ కార్యక్రమనికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి నాయకులు, జేసీ అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విగ్రహ ప్రారంభోత్సవం అనంతరం అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## చిన్న పొలమడలో కార్డెన్ సెర్చ్



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి రూరల్ పోలీసులు మండల పరిధిలోని చిన్న పొలమాడ గ్రామంలో శనివారం సిఐ. శివగంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఇళ్లు, బహిరంగ ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేసి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ప్రజలను హెచ్చరించారు. అనుమానిత వ్యక్తులపై నిఘా ఉంచామని, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## శ్రావణి ఆత్మహత్య కేసులో భర్త, అత్తమామల అరెస్టు

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : అత్తారింటి వేధింపులు తాళలేక పోలీసులచే సరైన న్యాయం జరగలేదని వాయిస్ మెసేజ్ రికార్డు చేసి ఆత్మహత్యకు పాల్పడిన శ్రావణి కేసులో నిందితులు అరెస్ట్ అయ్యారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఈ కేసు పై ప్రత్యేక విచారణ చేపట్టాలని గుంతకల్లు డిఎస్పి శ్రీనివాస్ కు ఆదేశాలు జారీ చేయడంతో 24గంటల్లో శ్రావణి ఆత్మహత్యకు దారి తీసిన పరిస్థితులపై దర్యాప్తు చేపట్టారు. అదనపు కట్నం కోసం వేధించిన భర్త శ్రీనివాసులు, అత్తమామలు శివప్ప, కరియమ్మలను అరెస్టు చేశారు. వీరిపై క్రైమ్ నంబర్ 147/2025 , యు/ఎస్, 85, 80 రెడ్ విత్ 3(5) బీఎన్ఎస్ సెక్షన్ లు నమోదు చేసినట్లు ఇంచార్జ్ డిఎస్పి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం పట్టణ సిఐ యువరాజ్ ఎస్సై స్వరూపిణి పాల్గొన్నారు.



## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

### – 610 గ్రాములు గంజాయి, టీవిఎస్ ఎక్సెల్ బైక్, ఒక మొబైల్ స్వాధీనం



తాడిపత్రి, మేజర్ న్యూస్:తాడిపత్రి మండల పరిధిలోని చుక్కులూరు గ్రామం సమీపంలో గంజాయి విక్రయిస్తున్నారని సమాచారం మేరకు రూరల్ పోలీసులు, శనివారం తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా డబ్బు సంపాదించేందుకు సులువైన మార్గంగా విలాసవంతలకు బానిసై గంజాయిని విక్రయిస్తున్న నంద్యాల జిల్లా ఆత్మకూరు గ్రామానికి చెందిన శేషాద్రి మరియు 16సం, బాలుడు అయినా ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ సిఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 610 గ్రాములు గంజాయి, టీవీఎస్ ఎక్సెల్, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

### – పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: జగద్గురు శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకుని రాయదుర్గం పట్టణం లో శనివారం వేణు గోపాల స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో క్రిష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తొలుత శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతా సారం సదా అనుసరణీయమని పేర్కొన్నారు. అనంతరం ఆయన రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రథోత్సవం ముందు టి. వీరాపురం గ్రామానికి చెందిన భజన బృందం చేసిన చెక్కభజన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు యాదవ కులస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## చెరువులో మహిళ శవం లభ్యం

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వీరాపురం పంచాయతీ వెంకటాపురం గ్రామంలో శనివారం విషాద ఘటన చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన సుజాత (28) అనే మహిళ గత రెండు రోజులుగా కనిపించక పోవడంతో భర్త పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో శనివారం గ్రామ సమీపంలోని చెరువులో సుజాత మృతదేహం లభ్యం కాగా మృతురాలు సుజాత గుర్తించారు. ఈ ఘటనపై పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధిం చిన పోలీసుల దర్యాప్తులో వివరాలు తెలియాల్సి ఉంది.

## శ్రీ లలిత నాట్యాలయ విద్యార్థులకు సన్మానం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీ కృష్ణాష్టమి శుభపరాన్ని పురస్కరించుకుని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, గుమ్మనూరు నారాయణస్వామి, అలాగే గుంతకల్లు యాదవ కమిటీ సభ్యులు కలిసి శ్రీ లలిత నాట్యాలయ వ్యవస్థాపకురాలు లక్ష్మీదు ర్గని, ఆమె విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం గుంతకల్లు కసాపురం రోడ్‌లోని శ్రీ కృష్ణ దేవాలయంలో జరిగింది. విద్యార్థులు అలరించిన భరతనాట్యం మరియు శాస్త్రీయ సంగీత ప్రదర్శనలు భక్తి, కృషి, ప్రతిభలకు నిదర్శనంగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ పిల్లల్లో భారతీయ సాంప్రదాయ కళల పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ, వారిని భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్తున్నందుకు లక్ష్మీదుర్గని అభినందించారు. విద్యార్థులు ఇదే ఉత్సాహం, భక్తి, క్రమశిక్షణతో తమ కళా ప్రయాణాన్ని కొనసాగించాలని ప్రోత్సహించారు.

## సన్ రైజర్స్ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**ఆకట్టుకున్న గోపికలు**
**శ్రీకృష్ణ వేషధారణలు**
**ఉత్సాహంగా**
**ఉట్టి కొట్టిన చిన్నారులు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన బెలుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందంతో కలిసి శ్రీకృష్ణుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కృష్ణుడి జీవిత విశేషాలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులకు ఉన్నతమైన చదువు, క్రమశిక్షణతో పాటు సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే పండుగల గురించి విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ మారెన్న తెలియజేశారు. కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలతో అలరించారు. శ్రీకృష్ణుడి పాటలకు గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణల చిన్నారులు నృత్యం చేశారు. ఉత్సాహంగా చిన్నారులు ఉట్టి కొట్టారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పాఠశాలను ఎంతో సుందరంగా బృందావనంలా అలంకరించారు. ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండ లంలో పలు గ్రామాల్లోని దేవా లయాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం కన్యకా పరమేశ్వరి ఆలయం, పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో, వడ్డేపల్లి గ్రామంలోని శ్రీ రామాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా వేపచెర్ల సనప తోపుదుర్తి గ్రామాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఒడ్డిపల్లి గ్రామంలో అన్నదాన కార్యక్రమమును నిర్వహించారు. సీతారాముల దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన సోమశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవులు, గ్రామస్తులు స్వతహాగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తాదులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## శ్రీ ఎర్రి తాత ఆలయంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన బెలుగుప్ప గ్రామంలో వెలసిన అవధూత శ్రీ ఎర్రితాత దేవాలయంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలు పురోహితుల రాంబాబు చేతుల మీదుగా నిర్వహించగా భక్తులు పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరము శ్రీ కృష్ణాష్టమి వేడుకల పవిత్రతను మరియు భగవద్గీత పారాయణం చేశారు, వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వినియోగాలు నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి వేడుక సందర్భంగా దేవాలయంలో భజన కార్యక్రమంలు రాత్రికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురహితులు రాంబాబు, శంకరన్న, బి మల్లికార్జున, రిటైర్డ్ టీచర్ పర్వతన్న, ధనుంజయ, టీచర్ మారెన్న, రాకేష్, వన్నూరు స్వామి, తిప్పేస్వామి, జయశంకర్, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు.. భారీ ర్యాలీ

**గుత్తి, మేజర్ న్యూస్ :** కృష్ణాష్టమి పర్వదినాన్ని పురుష్కరించుకోని పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శనివారం వైభవం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో కృష్ణుని ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఉంచి మన్రోసత్రం నుండి కొత్తపేట గ్రామంలో గల శ్రీకృష్ణుడు ఆలయంలోకి ఊరేగింపు చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జిల్లా అధ్యక్షుడు వేంకటశివుడు యాదవ్ హజరైయ్యారు. అనంతరం అలయం స్వామి వారికి హెూమం మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు అయా ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారి మొక్కులు తీర్చుకున్నారు. విచ్చేసిన



భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలో వెలసిన ఉరవకొండ బళ్లారి జాతీయ రహదారి శ్రీ రాధాకృష్ణ కళ్యాణ మండపం వద్ద ఉన్న శ్రీ గోపాలకృష్ణ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శ్రీ గోపాలకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కన్నుల పండువలా వేడుకగా నిర్వహించారు. విశ్వావసు నామ సంవత్సరం, శ్రావణమాసం శనివారం బహుళ అష్టమి ( శ్రీ కృష్ణాష్టమి ) పురస్కరించుకొని అర్చకులు ఫణి స్వామి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణునికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయాన్నే గోపూజ, గణపతి పూజ శాస్త్రోప్తంగా జరిపారు. అనంతరం గీత ప్రచారక్ దివాకర్ బృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గీతా పారాయణం సారాంశాన్ని గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ శ్రీ కరిబసవ రాజేంద్ర స్వామి భక్తులకు చదివి వినిపించారు. తదుపరి వేణుగోపాల స్వామి మూల విగ్రహానికి పంచామృతాభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించారు. స్వామివారికి విశేష పూజలు జరిపి, తదనంతరం మహా మంగళహారతి, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయం వద్ద బాలకృష్ణుడి అలంకరణలో ఉన్న చిన్నారుల వేషధారణ అందరిని ఆకట్టుకుంది. మధ్యాహ్నం గోపాలకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన సంతర్పణ కావించారు. ఆలయ ప్రాంగణం వద్ద శ్రీకృష్ణ తులాభారం ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా యాదవులు, భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీకృష్ణుని ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గోపాలకృష్ణ యాదవ సంఘం ప్రతినిధులు విశ్రాంత ఎంపీడీవో గణేష్ బాబు, మల్లయ్య, శ్రీరాములు, విశ్రాంత హెచ్.ఎం పోతప్ప, నరసింహులు, సుధాకర్ యాదవ్, గోపికృష్ణ, ఎల్ఐసి గోవిందు, మార్కెట్ యార్డ్ సుధాకర్, కృష్ణ యాదవ్, హనుమప్ప పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండల పరిధిలోని ఓబగానపల్లి గ్రామంలోని గొల్లల దొడ్డిలో గోకులాష్టమి సందర్భంగా గోకుల కుల సోదరులు శనివారం శ్రీ కృష్ణ పరమాత్ముడి విగ్రహం ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. పిల్లలు, మహిళలు, యువకులు తలంటి స్నానం చేసి పలు రకాల పూజలు చేశారు. ఆ ప్రాంతమంతా గోకులుడి కీర్తనాలతో మారుమ్రోగింది. అక్కడికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. గత 5 సంవత్సరాలుగా కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఆ కాలనీలో యువకులు ఘనంగా జరుపుకున్నారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో కుల పెద్దలు పాల్గొన్నారు.

## వినాయక చవితిని

## ఘనంగా జరుపుకోవాలి

**వెలిగొండ గ్రామంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వినాయక చవితి పర్వదినాన్ని గ్రామస్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై జనార్దన్ నాయుడు సూచించారు. శనివారం మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో ఎస్సై జనార్ధన్ నాయుడు పోలీసులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో అనుమానిత ప్రాంతాలు, ఇళ్లలో సోదాలు నిర్వహించారు. గ్రామస్తులను సమావేశపరిచి వారికి వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతులు తీసుకోవాలని, పండుగ సందర్భంగా ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ పోలీసులు, గ్రామ పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు

## పయ్యావుల సోదరుల తోడ్పాటు

**గడేకల్లు గ్రామంలో మొక్కలు**
**నాటి నీరు పోసిన తెదేపా శ్రేణులు**



**విడపనకల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు తోడ్పాటుతో గ్రామంలో పర్యావరణాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెదేపా నాయకులు భీమిలింగప్ప చౌదరి, సీతారాముడు, బళ్లారి శీన తెలిపారు. శనివారం మండలంలోని గడేకల్లు గ్రామంలో తెదేపా ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పెద్ద ఎత్తున మొక్కలు నాటి నీరు పోశారు. ఒక్క రోజులో పెద్ద కానుగ, నేరేడు, తదితర మొక్కలను నాటి నీరు పోశారు. గ్రామంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా, సచివాలయం, పోలేరమ్మ గుడి, శ్రీ పెన్నా ఓబులేశ్వర స్వామి దేవాలయం తదితర ప్రాంతాల్లో సుమారు 150 మొక్కలను నాటినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు భీమ లింగప్ప చౌదరి, సీతారాముడు, బళ్లారి శీన మాట్లాడుతూ వర్ష ఋతువు మొదలైందని, రోజు వానలు సమృద్ధిగా కురుస్తుండడంతో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మొక్కలకు నీరు పోసి వాటి సంరక్షణకు తమ వంతు బాధ్యత తీసుకుంటామని చెప్పారు. గ్రామంలో పర్యావరణాన్ని పెంపొందించేందుకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని తమ వంతు బాధ్యతగా తీసుకున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

## మురడి అంజన్నకు పోటెత్తిన భక్తజనం

### అంజన్న నామస్మరణతో మార్మోగిన ఆలయం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాస నాలుగో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం నుంచి క్యూ లైన్ లో బారులు తీరి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.. ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు.. స్వామి వరకు ఉదయం నుంచి సుప్రభాత సేవతో మొదలుకొని కుంకుమార్చన, ప్రత్యేక జలాలతో కూడిన అభిషేకం, వెండి కవచలంకరణ, బంగారు పాదములు అలంకరణ, మహా పుష్పాలంకరణ, మహా నివేదన తదితర ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ ఈవో కే.నరసింహారెడ్డి ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ తెలిపారు. రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ ఆదేశాల మేరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.. ఈవో కే.నరసింహారెడ్డి ఎంపీటీసీ తలారి గంగాధర్, సర్పంచ్ గంగన్న ఉదయం నుంచి ఆలయంలో పర్యవేక్షించారు..

## విరబూసిన బ్రహ్మ కమలం



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలంలోని కరుట్లపల్లి గ్రామంలో కాంట్రాక్టు విధ్యుత్ ఉద్యోగి అయిన ఎస్ ధనుంజయ, జ్యోత్స్న వారి ఇంట్లో శనివారం రోజున బ్రహ్మకమలం విరబూసింది. దీంతో అతని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు బ్రహ్మకమలాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఏడాదికి ఒకసారి మాత్రమే పూలు వికసించి కొన్ని గంటల వ్యవధిలోనే ముడుచుకుంటాయని ధనుంజయ అన్నారు. పూలను శివాలయంలో సమర్పిస్తామని వారు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొన్నారు. చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో అలరించారు. ఉట్టికొట్టి కన్నుల పండుగ గావించారు. శ్రీ కృష్ణ లీలలు అభినయ గేయాలతో ప్రదర్శించి భక్తి భావాన్ని పెంపొందించారు. ముఖ్య అతిథి పలువురి సత్యనారాయణ పాల్గొని శ్రీ కృష్ణాష్టమి విశిష్టత వివరిస్తూ కృష్ణా అంటే మన కష్టాలు తీరుతాయని, మన విధులు, వ్యక్తిగత పనులు చేసుకుంటూ శ్రీకృష్ణ నామాన్ని ఉచ్చరిస్తూ ఉంటే జీవితంలో ఎదురయ్యే కష్టాలను అవలీలగా దాటగలమని అన్నారు. కార్యక్రమములో ప్రధానాచార్యులు కరణం తిరుమల రావు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు భగవంతుడు విష్ణువు అవతారంగా ద్వాపరయుగంలో జన్మించి, భక్తులను రక్షించి, దుష్టులను సంహరించాడని కురుక్షేత్రంలో ఇచ్చిన భగవద్గీత ఉపదేశం మనకు ధర్మం, కర్తవ్యము, భక్తి మార్గాన్ని చూపుతుందని శ్రీకృష్ణుని శరణు వహిస్తే రక్షణ మనకు లభిస్తుందని అన్నారు. కమిటీ సభ్యులు రంగనాథ శర్మ, శ్రీనివాస మూర్తి, నాగరాజు, చంద్రమోహన్, శాలివాహన శర్మ, నాగభూషణం, చలపాది రాఘవేంద్ర, పోషకులు, ఆచార్య బృందం పాల్గొన్నారు.

## సింగిల్ విండో డైరెక్టర్ శివప్పకు ఘన సన్మానం



అగళి మేజర్ న్యూస్:అగళి సింగిల్ విండో సొసైటీ కార్యాలయానికి త్రీ మెన్ కమిటీ లో భాగంగా అగళి మండలంలో టిడిపి సీనియర్ నాయకుడు వీరాభిమాని పి. శివప్పకు డైరెక్టర్ పదవి దక్కడంతో శనివారం తన తోటి స్నేహితులు శాలువా కప్పి పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికి పదవులు దక్కడం, గ్రామాల్లో చిన్న కార్యకర్తలను సైతం అధిష్టానం గుర్తించి పదవులను కేటాయించడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని మాజీ సర్పంచ్ శివలింగప్ప, ప్రిన్సిపాల్ గురునాథ్, విద్యుత్ లైన్మెన్ నరసింహమూర్తి,, కోడిపల్లి ఇంజనీర్ నరసింహమూర్తి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు పార్టీ అభివృద్ధి కోసం శివప్ప ఏ పదవిని ఆశించకుండా ఎన్నికల్లో పార్టీ నిలబెట్టిన వ్యక్తుల గెలుపు కోసం ఎంతో కష్టపడి పని చేసేవారని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా పార్టీ కార్యకర్తలు ప్రజల కోసం ఎంతో శ్రమించే వారని కష్టసుఖాల్లో వారికి తోడు నీడగా ఉండి నేనున్నానంటూ కార్యకర్తల్లో ధైర్యం నింపి పార్టీ అభివృద్ధికి ఎంతో సేవ చేసే వారని వారు కొనియాడారు. ఇప్పటికైనా పి. శివప్ప సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి ఆయనకు డైరెక్టర్ పదవి ఇచ్చి గౌరవించడం, సింగిల్విండో సొసైటీలో డైరెక్టర్ పదవి రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## హిందూపురం అప్ గ్రేడ్ సిఐ ఆంజనేయులు పోలీస్ మార్క్

### - ఎఎస్బిఐ బ్యాంక్ చోరీ కేసులో హర్యానా రాష్ట్రం వెళ్లి నిందితులను అదుపులోకి తీసుకున్న సిఐ ఆంజనేయులు






హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండలం తూముకుంట పారిశ్రామికవాడలోని ఎస్బిఐ బ్యాంకులో 20 రోజుల క్రితం 11 కేజీల బంగారు ఆభరణాలు, 37 లక్షల నగదును దోచుకెళ్లిన కేసును సవాల్ గా తీసుకున్న సిఐ ఆంజనేయులు గతంలో హిందూపురం సబ్ డివిజన్ ప్రాంతంలో 'స్టార్ స్పోర్ట్స్ ఎస్సైగా తనకంటూ ఒక మార్కును నిలుపుకున్నారు అదే తరహాలో హిందూపురం పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించిన తర్వాత బ్యాంకు దోపిడీ కేసు సి ఐ ఆంజనేయులు కు సవాల్ గా మారింది. సెలవు పై వెళ్లిన సి ఐ ఆంజనేయులు వెంటనే విధుల్లోకి చేరి పాత నేరస్తుల పై నిఘా ఉంచి గతంలో టాస్క్ ఫోర్స్ సీఐగా పనిచేసిన సమయంలో ఆ టీంలో ఇద్దరి కానిస్టేబుల్ లను అటాచ్ చేసుకొని హర్యానా రాష్ట్రంలో పాత నేరస్తుడైన అనిల్ కుమార్ పర్వాన్ నే కీలక ముద్దాయిని అదుపులోకి తీసుకొని ఆ ముద్దాయితో పాటు అతని ముఖ్య అనుచరుడిని అదుపులోకి తీసుకొని హర్యానా రాష్ట్రంలో కోర్టులో హాజరు పరిచి కోర్టు అనుమతులతో ముద్దాయి లను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా పోలీసులు ప్రకటనలో తెలిపారు.అంతేకాకుండా ఈ బ్యాంకు లో చోరీకి పాల్పడిన బంగారు సొత్తు నగదును ఇంకా ముద్దాయిల నుండి రికవరీ చేయాల్సి ఉందని డీఎస్పీ మహేష్ ఓ ప్రకటనలో తెలిపారు.

## పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి

# భక్తులకు కుచ్చుటోపి..

### - అమాంతం పెరిగిన టెంకాయల ధర



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పెన్నహోబిలంలో గుత్తేదారు టెంకాయల ధరలు అమాంతం పెంచేశారు. టెంకాయల ధర కొండెక్కడంతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్తులతలపై కుచ్చుటోపి పెట్టారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుత్తేదారు ఎన్నడూ లేనంత ధర పెంచి బహిరంగ మార్కెట్లో కన్నా సగం ఎక్కువ డబ్బులు ముక్కు పిండి భక్తుల నుంచి వసూలు చేస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉన్నపలంగా ఒక్కొక్క టెంకాయపై రూ.60ల ధర పెంచి బాదేస్తున్నా ఆలయ అధికారి పట్టించుకోవడం లేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తొలినుంచి దేవదాయ శాఖ షరతులకు తలొగ్గి విక్రయాలు జరగాలన్నది బహిరంగ వేలం నాటి నిబంధన. ఇప్పటిదాకా స్థానిక గుత్తేదారులకే టెండర్ దక్కడంతో నిబంధనలు అనుసరిస్తూ టెంకాయల విక్రయాలు జరిగిన పరిస్థితి. ఇటీవల టెంకాయలు అమ్ముకునే హక్కు స్థానికేతరులు దక్కించుకోవడంతో మమ్మల్ని ఎవరు అడిగే వారు లేరన్న ధోరణితో ధర అమాంతం పెంచేసి నిలువునా సొమ్ములు దోచేయడం ఏమిటని భక్తులు వాపోతున్నారు . తక్షణమే టెంకాయల ధర తగ్గించి , విక్రయాలు జరిగే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని యావన్మంది భక్తులు దేవదాయ శాఖ అధికారులను కోరుతున్నారు.

# భీతిల్లిన పట్టుకేంద్రం

మొదటి పేజీ తరువాయి

భార్య కంటే చనువు గా ఉండే మహిళకు తన మనసులో ఉన్న మాటను నిర్మోహమటగా చెప్పేస్తుంటారు. ఇటువంటి తరుణంలో ఆ మహిళను అదుపులోకి తీసుకొని విచారిస్తే మరిన్ని కీలకమైన సమాచారం బయటపడే అవకాశం లేకపోలేదని పలువురు పేర్కొంటున్నారు.

### నూర్ మహమ్మద్ తల్లి, సోదరిని విచారించిన పోలీసులు..

పోలీసు అదుపులో ఉన్న నూర్ మహమ్మద్ను ఎవరికి కనిపించకుండా ముఖానికి ముసుగు వేసి శనివారం ఉదయం ధర్మవరంలోని ఆయన స్వగృహానికి భారీ బందోబస్తు మధ్య తీసుకొచ్చారు. ఇంటినీ అణువణువునా గాలించారు. మేడపైకి మరెవరిని రానీయకుండా అదుపులో ఉన్న నూరు మహమ్మద్ తో పోలీసులు వెళ్లారు. అక్కడ సాటిలైట్ సెల్ ఫోన్ తో పాటు పలు సిమ్ముల తో పాటు పలు కీలక ఆధారాలు లభ్యమైనట్లు తెలుస్తోంది. అనంతరం నూర్ మహమ్మద్ తల్లి హజ్రాని, సోదరి షబానాను విచారించారు. వచ్చి వెళ్లేటప్పుడు స్టీల్ బాక్సులు ఏమైనా తెస్తుంటారా అని అడిగినట్లు సమాచారం. అయితే నూర్ మహమ్మద్ హొటల్ అయిపోయిన తర్వాత రాత్రికి వస్తారని ఉదయం కాగానే మసీదుకు వెళ్తుంటారని తమతో కూడా ఎక్కువగా మాట్లాడరని తల్లి, సోదరి సమాధానమిచ్చినట్లు తెలుస్తోంది. ఇంటిలో ఉన్న చెవిలో హెడ్ ఫోన్స్ పెట్టుకొని నిరంతరం మాట్లాడుతుంటారని అయితే మరో మహిళతో మాట్లాడుతున్నారేమోనని అనుకున్నామని పోలీసులకు వివరించినట్లు తెలుస్తోంది. అలా వారిద్దరితో మాట్లాడుతూనే వారి యొక్క ఆధార్ కార్డులు, రేషన్ కార్డు వంటివి పరిశీలించిన అనంతరం సోదరి షబానా చెందిన ఒరిజినల్ ఆధార్ కార్డు పట్టుకెళ్ళినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. షబానా ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకెళ్లడం పలు అనుమానాలకు దారితీస్తోంది.



## ఇస్కాన్ దేవాలయం వద్ద పటిష్ట బందోబస్తు.. డ్రోన్లతో నిఘా



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం పురస్కరించుకుని జిల్లా ఎస్పీ,జగదీష్, ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రముఖ దేవాలయాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు, తోపులాటలు లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయించి దర్శనాలు సాఫీగా జరిగేలా ఆయా దేవాలయాల అధికారులు, కమిటీల సభ్యులతో కలసి విధులు నిర్వహిస్తున్న పోలీసులు, అనంతపురం ఇస్కాన్ దేవాలయంతో పాటు జిల్లాలోని ముఖ్య దేవాలయాల పరిసరాలలో ట్రాఫిక్ జామ్ కాకుండా పటిష్ట చర్యలు తీసుకొన్నారు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా, చోరీలు, ఈవ్ టీజింగ్‌లకు లేకుండా జాగ్రత్తలు చేపట్టిన పోలీసులు.

## వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పలు దేవాలయాల్లో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించుకుం టున్నారు. అందులో భాగంగా స్థానిక అరవింద నగర్ లో ఉన్న శ్రీకృష్ణ అరవింద మందిరంలో మందిరం అధ్యక్షురాలు డా. మీరా దేవి ఆధ్వర్యంలో ఉదయం నుంచి అభిషేకాలు, గోపూజ, ఊంజల సేవ, విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులు గోపి, రాధా వేషధారణలు, నృత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మందిరం కార్యదర్శి బత్తలపల్లి సత్య రంగారావు, విజయలక్ష్మి, రాజశేఖర్, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం చిన్న మార్కెట్ వద్ద శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం నందు శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు అలంకరణ అనంతరం రాధాకృష్ణుల కళ్యాణం శాస్త్రవేత్తంగా నిర్వహించారు. అనంతరం వేదమంత్రాలు మంగళ వాయిద్యాలతో స్వామివారి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. మహా మంగళారతి అనంతరం తీర్థప్రసాద వినియోగ అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా పిల్లల రాధాకృష్ణుల వేషధారణ అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డిఇ రమేష్ కుమార్, ఆలయ ధర్మకర్త నందకిషోర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జెపికె రాము, వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణప్ప, ఆకుల సూర్యనారాయణ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వలసలో స్త్రీ శక్తి కార్యక్రమం జయప్రదం చేయండి : పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పే స్వామి ఆదేశాల మేరకు వలస గ్రామం నందు స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా రాష్ట్ర మహిళా మణులకు శ్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమంలో సాయంత్రం నాలుగు గంటలకు హిందూపురం నుండి వయా వీ అగ్రహారం బస్సు సమయానికి వలస పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు , మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ మండల కన్వీనర్ సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మాజీ జడ్పిటిసి కె నర్సింహామూర్తి, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్ మరియు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వలస పంచాయితీ కన్వీనర్ బిఎస్ నాగరాజు పిలుపునిచ్చారు.

## సరస్వతి విద్యా మందిరంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని సరస్వతి విద్యా మందిరం పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు చిన్నారులకు శ్రీకృష్ణ భగవానుని జీవిత చరిత్రను ఆయన చేసిన లీలలను తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు శ్రీకృష్ణ గోపిక వేషధారణలో నృత్యాలు చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. అదే విధంగా చిన్నారులతో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కుశల్, హిమతేష్ ,నితిన్ ,మీనాక్షి, హరిణి,ప్రధాన చార్యులు సత్యవతి, ప్రశాంతి ,వెంకట రాముడు ,ప్రకాష్ ,కళ్యాణ్ కుమార్, పార్థసారథి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు

### ఇళ్లు, దుకాణాలు, పరిసర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు



అనంతపురం మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఆయా పరిధుల్లో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక దృష్టి పెడుతూ,చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికెళ్లరాదని సూచించిన ఆయా పోలీసులు జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాలు,కాలనీలలో ఈరోజు తెల్లవారు జామున నుండీ విస్తృత తనిఖీలు చేపట్టారు. ఫుట్ పెట్రోలింగ్, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి గంజాయి- అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, క్రైం అగనెస్ట్ ఉమెన్ , శక్తి యాప్ , డయల్ - 100, సిసి కెమేరాల ప్రాముఖ్యత, తదితర అంశాలపై అవగాహన చేశారు. అంతేకాకుండా... రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. గ్రామాలలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాలలో ప్రజలకు సూచించారు. గంజాయి, కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో... పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. అక్రమ మద్యం జోలికెళితే చర్యలు తప్పవని హెచ్చరి కలు జారీ చేశారు. పాత కేసుల్లో నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. బెల్టు దుకాణాలు నిర్వహించి మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుం టామని పోలీసులు ఆయా గ్రామాలలో తెలియజేశారు.

## ప్రాణాలు తీస్తున్న కల్తీకల్లు దుకాణాలను సీజ్ చేయండి

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి డిమాండ్**



రాయదుర్గం, మేజర్ న్యూస్: యువకుల ప్రాణాలు తీస్తున్న కల్తీకల్లు దుకాణాలను వెంటనే సీజ్ చేయాలని, కల్తీకల్లు దుకాణాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి, జైలుకు పంపాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం తన నివాసంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాయదుర్గం నియోజకవర్గంలో విచ్చలవిడిగా తయారవుతున్న కల్తీకల్లు తాగి, కర్నాటకకు చెందిన సరిహద్దు గ్రామాల యువకులు ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడంతో వారి భార్యలు వితంతువులుగా మారారని, కర్నాటకలోని సండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే స్వయాన కర్నాటక అసెంబ్లీలో ప్రస్తావించిందంటే రాయదుర్గం నియోజకవర్గంలో కల్తీకల్లు తీవ్రత ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ధనార్జనే ధ్యేయంగా కల్తీకల్లు తయారు చేసి, విచ్చల విడిగా అమ్ముతున్నా ఎక్సైజ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. వారికి జీతాలు, మరోపక్క గీతాలు వస్తున్నా, కల్తీకల్లు విక్రయాలను ప్రోత్సహించి మామూళ్లు దండుకుంటుని , యువకుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. కల్తీకల్లు విక్రయదారులతో ఎక్సైజ్ అధికారులు కుమ్మక్కు కావడంతోనే ఈ దందా కొనసాగుతోందన్నారు. ఈ ఏడాది కల్తీకల్లు తయారు చేసే డిపోను సీజ్ చేసినా, వ్యాపారం మాత్రం ఇంకా పెచ్చరిల్లిందని విమర్శించారు. కల్లులో ప్రాణాంతకమైన ఆల్ఫాజోలం, క్లోరైడ్ హైడ్రేట్ రసాయానాలు కలిపి ప్రజల రక్తం పీలుస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్రలో కల్తీకల్లు విక్రయదారులపై కర్నాటకలో 160కి పైగా కేసులు నమోదు చేశారంటే, కల్తీకల్లు తీవ్రత ఎంతుందో ఆందోళన కలిగిస్తోందన్నారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఈ ఘటనపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి, కల్తీకల్లు నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కల్తీకల్లు వ్యాపారాన్ని పూర్తిగా రద్దు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆయన కోరారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రసిద్ధ దేవాలయం పెన్నహో బిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, వేడుకగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు దీర్చారు. తదుపరి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. తదనంతరం నరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, భక్తుల దర్శనార్థం ఉత్సవమూర్తులను ఆలయ ముఖ మంటపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ గావించారు. ఆఖరి శ్రావణ శనివారం పురస్కరించుకొని నరసింహ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, సిబ్బంది మారుతి ప్రసాద్, దండా వెంకటేశులు, ప్రకాష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అవార్డు పొందిన చిరుద్యోగికి ఘన సన్మానం

హిందూపురం మేజర్ న్యూస్: సాధారణంగా ముఖ్యమైన ప్రభుత్వ శాఖల్లో మంచి హోదాలో పనిచేస్తున్న అధికారులకు అవార్డులు రావడం... వారి నుంచి లబ్ధి పొందిన వారు సన్మానం చేయడం సర్వసాధారణం. అయితే ఓ చిరు ఉద్యోగికి తాము వివిధ పోటీ పరీక్షల్లో సాధన కోసం వెళ్లిన సందర్భంగా..సహకారం... ప్రోత్సహం అందించిన ఆయన కు వివిధ ఉద్యోగాలు పొందిన వారు ఘనంగా సన్మానం చేసిన అరుదైన సంతోషం కలిగించిన విషయం హిందూపురం లో చోటుచేసుకుంది. హిందూపురం రోడ్లు, భవనాల శాఖ లో గత 33 సంవత్సరాల నుండి గ్యాంగ్ మజ్దూర్ గా పనిచేస్తున్న రామాంజి కి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర అవార్డు వచ్చిన విషయం తెలిసిన వెంటనే...ఉద్యోగ పోటీ పరీక్ష ల్లో సాధన చేసి ఉద్యోగాలు పొందిన వారు హిందూపురం కు విచ్చేసి రోడ్లు, భవనాల శాఖ ఆతిథి గృహ లో ఆత్మీయతతో సన్మానించారు.



### ఇది రైతు
# సంక్షేమ ప్రభుత్వం

- రైతులు ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం
- ధర్మవరంలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ
- కిలోమీటర్ల మేర సాగిన ట్రాక్టర్ల ర్యాలీ
- భారీగా తరలివచ్చిన రైతులు, టిడిపి నేతలు



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్:ఇది రైతు సంక్షేమం ప్రభుత్వమనీ ,రైతులు ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం అని ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి పేర్కొన్నారు. శనివారం ధర్మవరం పట్టణంలో ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో ఎర్రగుంట తెలుగు దేశం పార్టీ కార్యాలయం నుంచి గాంధీ నగర్ సర్కిల్ వరకు వందలాది ట్రాక్టర్లతో కూటమి ప్రభుత్వానికి మద్దతుగా కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. సుమారు వందలాది మంది రైతులు,టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని రాష్ట్రంలో దాదాపు లక్షలాదిమందికి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు మొదటి విడత ద్వారా 7000 రైతు ఖాతాకు జమ చేశామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల ను 90 శాతం అమలు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, జక్కంపూటి సత్యనారాయణ, ప్రభాకర్ నాయుడు,రమేష్ బాబు,తుమ్మల మనోహర్,చల్లా శ్రీనివాసులు ,సురేంద్ర,గంటాపురం జగ్గు, తాడి మర్రి కన్వీనర్ కూచి రాము,, హర్ష, గొట్లూరు శ్రీనివాసులు,విజయ్ సారధి, మేకల రామాంజనేయులు, ఏలుకుంట్ల రమణ,విజయ్ చౌదరి,జంగం నరసింహులు, ఆజాద్, రాఘవ రెడ్డి,అదేప్ప నాగూర్ హుస్సేన్,రాళ్లపల్లి షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

**పార్టీ నేతలకు కార్యకర్తలకు పరిటాల శ్రీరామ్ అభినందనలు..**

అన్నదాత సుఖీభవ పథకం కింద ముఖ్యమంత్రి చంద్రబాబు కు కృతజ్ఞతలు చేపట్టిన సంఘీభావ ర్యాలీకి తరలివచ్చిన టిడిపి నేతలకు కార్యకర్తలకు అభిమానులకు ధర్మారం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అభినందనలు తెలిపారు

### ఘనంగా ఏడు
## శనివారాల వ్రతం

**అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్** పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 7 శనివారాల వ్రతములు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 40 మంది మహిళలచే ఈ వ్రతమును నిర్వహించినట్లు అర్చకులు రాజేష్ ఆచార్యులు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ధర్మకర్తలు చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్, జింకా రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు చెన్నం శెట్టి రమేష్ లు వ్రతమునకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..... ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలను తాము నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్చకులు వెంకటేశ్వర స్వామి వారిని వివిధ పూలమాలలతో పట్టు వస్త్రాలతో తులసి ఆకులతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. 40మంది మహిళలు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని ముందు పెట్టి సాంప్రదాయ పద్ధతిలో సామూహికంగా ఈ వ్రతములను నిర్వహింపజేశారు. ఇటువంటి వ్రతాలను ఆలయంలో చేపట్టడం పట్ల భక్తాదులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## గొట్లూరు సర్పంచ్ పిట్టా నరసమ్మకు పురస్కారం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని గొట్లూరు గ్రామ సర్పంచి పిట్టా నరసమ్మ కేంద్ర జల శక్తి మంత్రి గజేంద్ర శకావత్ అధికారుల నుంచి స్వచ్ఛ పురస్కారమును అందుకున్నారు. గ్రామంలో మలవిసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్ది నందుకు కేంద్ర ప్రభుత్వం నరసమ్మను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగింది. గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమాలు 100 శాతము మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టడం వల్ల కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో జరిగిన స్వాతంత్ర వేడుకలకు ఆహ్వానంలో భాగంగా ఈ పురస్కారం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి మనోహర్, సచివాలయ ఉద్యోగులు, గ్రామ ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వివిధ ప్రభుత్వ అధికారులు సర్పంచ్ నరసమ్మకు అభినందన శు భాకాంక్షలు తెలియజేశారు..

## ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : పట్టణంలోని కొత్తపేటలో గల ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా కరెస్పాండెంట్ చాంద్ బాష ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తదుపరి చిన్నారులు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణ, తదుపరి ఉట్టి కొట్టుట లాంటి కార్యక్రమాలు చూపురాలను ఎంతగానో అలరించాయి. అనంతరం ప్రతిభ కల్పిన చిన్నారులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టరు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### మినరల్ వాటర్
# ప్లాంట్ ప్రారంభం



తాడిమర్రి ,మేజర్ న్యూస్ మండలం పిన్నదరి గ్రామంలో శనివారం ఆర్ఓ ప్లాంట్ ప్రారంభోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ సతీమణి త్రివేణి , కుమారుడు రిషి అద్వాని ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభించారు ఈ సందర్భంగా త్రివేణి మాట్లాడుతూ ఆర్వో ప్లాంట్ ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన సురక్షితమైన తాగునీరు అందుతుందని తెలిపారు అలాగే నీటి నాణ్యత పై ఆందోళనలో ఉన్న గ్రామాలకు ఈ విధమైన చర్యలు ఎంత అవసరమని చెప్పడం జరిగినది సత్య కుమార్ ధర్మవరం నియోజకవర్గానికి రుణపడి ఉంటారని ధర్మవరం నియోజకవర్గం ప్రజలకు సమస్యలు లేనివిధంగా అన్ని విధాల అభివృద్ధి బాటలో నడుపుతారని సందర్భంగా చెప్పడం జరిగినది ఈ కార్యక్రమానికి తాడిమర్రి మండలం బిజెపి నాయకులు మండల అధ్యక్షులు దేవర రామ్మోహన్ బిజెపి సీనియర్ నాయకులు అంబర్ సతీష్ ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ అంబటి అరుణ శ్రీ, టిడిపి మండల కన్వీనర్ కూచి రాము , టి ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు ముంటి మడుగు హర్ష వర్ధన్ టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ విశ్వనాథ్, సీనియర్ నాయకులు సన్నారాయణ, గోనుగుంట్ల నాగభూషణ్ ఉపాధ్యక్షులు అనుగుర్తి రమణ గ, ప్రధాన కార్యదర్శి ఆనంద్ , మండల మాజీ అధ్యక్షులు నిడిగల్లు రామాంజనేయులు , గొంగటి రమేష్, ఏటుకూరి నాయుడు సదాశివుడు ,షేక్షావలి షబ్బీర్ ,చిన్న పార్ధ , శ్రీనా, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకలను తిలకించిన మంత్రి





ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: పట్టణంలోని యాదవ వీధిలో గల శ్రీ జయ కృష్ణ స్వామి దేవస్థానంలో శ్రీ కృష్ణాష్టమి మహోత్సవ వేడుకలు ఆలయ కమిటీ, పట్టణ మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం గోపూజ, అర్చన, గ్రామోత్సవం, ఉట్టి కొట్టు కార్యక్రమం అంగరంగ వైభవంగా తల్లిదండ్రులు, వారి పిల్లలు, యాదవ వీధి ప్రజలు నడుమ అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. పిల్లలకు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం చిన్నారులు వేసుకున్న వేషధారణకు ముద్దులైనారు. తదుపరి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని స్వయంగా తిలకించి వారి సంతోషాన్ని ప్రకటించారు. ఇటువంటి కార్యక్రమాలు హిందూ సాంస్కృతిక సంప్రదాయాలకు కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బత్తలపల్లిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**బతలపల్లి మేజర్ న్యూస్** :శ్రీకృష్ణుని జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో వివిధ పాఠశాలలు, ఆలయాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులను కృష్ణునిగా, గోపికలుగా అలంకరించి పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.చిన్నారుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. కృష్ణుడు వేణువు ఊదుతూ, గోపికలు ఆయనతో నృత్యం చేస్తున్నట్లుగా చిన్నారులు ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాలు ప్రజలను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. కృష్ణాష్టమి పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో మాజీ మంత్రి



**గోరంట్ల, మేజర్ న్యూస్** : గోరంట్ల మండలం పరిధిలోని మల్లాపల్లి సర్పంచ్ శివానంద, నంజుండప్ప, సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల కార్యక్రమాల్లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు మాజీ మంత్రి మాలగుండ్ల శంకర నారాయణ హాజరై వేడుకలలో భాగంగా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ నారాయణ, సర్పంచులు నర్సిరెడ్డి, మణి శివశంకర్ రెడ్డి, లక్ష్మి నారాయణరెడ్డి, యాదవ కులస్తులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



తాడిమర్రి ,మేజర్ న్యూస్ మండలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ని శనివారం అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు, శ్రీకృష్ణుని విగ్రహాలకు పంచామృతాభిషేకం నిర్వహించి అందంగాలంకరించిన శ్రీకృష్ణ మండలంలో వుంచి అష్టోత్తర శతనామావళి పుష్పాభిషేకం నిర్వహించారు అలాగే పలు రకాల కృష్ణ విగ్రహాలను ఉంచి పూజలు నిర్వహించారు, శ్రీకృష్ణునికి ఇష్టమైన అటుకులను పలు రకాల వంటకాలతో తయారు చేసి స్వామివారికి నైవేద్యంగా సమర్పించి మహా మంగళహారతి భావించారు శ్రీకృష్ణుని పాటలను వినిపించారు. తమ ఇళ్లలోని పిల్లలకు శ్రీకృష్ణుని వేషధారణలు వేసి ఫోటోలు తీసుకొని తమ బంధువులకు మిత్రులకు హ్యాట్సఫ్ ద్వారా పంపుకొని ఆనందపడ్డారు.

## ఘనంగా శ్రీకృష్ణ జయంతి వేడుకలు



**చెన్నేకొత్తపల్లి :మేజర్ న్యూస్** మండల కేంద్రంలో త్రైత సిద్ధాంత ప్రబో ధ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలు ప్రబోధ సేవా సమితి కార్యకర్తలు మండల కేంద్రంలోని న్యామద్దల రోడ్డు ప్రక్కన ఉన్న ప్రదేశంలో శ్రీకృష్ణుని వేదికను ఏర్పాటు చేసి అందులో కృష్ణుని ప్రతిమను ప్రతిష్టించారు.ఐదవ రోజు స్వామి వారిని ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేసి గ్రామం లోని ప్రధాన వీధుల్లో గ్రామోత్సవం నిర్వహిస్తారు.ఈ సందర్భంగా ఉత్సవ వాహనం ముందు పలువురు ప్రబోధ సేవా సమితి కార్యకర్తలు పెద్ద ఎత్తున భజనలు చేస్తూ పాటలు పాడుకుంటూ ముందుకు సాగిపోతూ ఉంటారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు అందిస్తారు.

### పాఠశాల ఆవరణంలో
## మొక్కలు నాటిన పూర్వ విద్యార్థులు

**చెన్నేకొత్తపల్లి :మేజర్ న్యూస్** మండలంలోని మేడాపురం గ్రామంలో మండల పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థులు శ్రమదానం చేశారు. ఇంతే కాకుండా వారు సొంత ఖర్చులతో జెసిబి తో చదును చేయించడం జరిగింది. చదును చేసిన ప్రదేశంలో గుంతలు తీసి వేపా, రావి, చింత , కానుగ, మర్రి,మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చిన1990-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు చేసిన సేవా కార్యక్రమానికి పలువురు గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎమ్మెల్యే కందికుంటకు వినతి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన మణెమ్మ శని వారం ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ కు వినతిపత్రం అంద జేశారు. సుమారు గత 20 ఏళ్ళుగా తనకు వికలత్వ పెన్షన్ వస్తుందని, తనిఖీల్లో భాగంగా అధికారులు నిర్లక్ష్యంతో తనకు పెన్షన్ నిలిపివేశారని తనకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తమ సమస్యను తెలియజేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పందిస్తూ ఉన్నత అధికారులతో మాట్లా డి సమస్య పరిష్క రించి న్యాయం చేస్తా మని మనెమ్మకు హామీ ఇచ్చారు. బాధితురాలు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియ జేశారు. కన్వీనర్ రాజశేఖర్ బాబు, సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు, సింగల్ విండో డైరెక్టర్ గంగులప్ప, బూత్ ఇంచార్జ్ షేక్ సుభహాన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శని వారం త్రైత సిద్ధాంత సేవాసమితి ఆధ్వ ర్యంలో శ్రీకృష్ణ జన్మా ష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. శ్రీకృష్ణ భగ వానుని ప్రతిమను రథం ద్వారా ఊరేగిం పు చేసి, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హిస్తూ, తీర్థ ప్రసా దాలు అందజేశారు. శ్రీకృష్ణుని గురించి, భగవద్గీత శ్లోకాలు తెలుపుతూ కృష్ణ పరమాత్ముని మహిమలను తెలు పుతూ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత బోధన సమితి సభ్యులు ఆదినా రాయణ,పీఈటి. గోపీనాథ్ యాదవ్, రంగప్ప, రాజశేఖర్, నాగరాజు, గణేష్, తిమ్మప్ప, లోకనాథ్, మంజుల, దేవమ్మ, లక్ష్మీదేవి తో పాటు పలువురు పాల్గొ న్నారు.

## గుట్ట ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు..



మడకశిర మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర పట్టణ పరిధిలోని పెనుగొండ ప్రధాన రహదారి కి అతి చేరువలో గల గుట్ట ఆంజనేయస్వామి ఆలయం లో శ్రావణమాస శనివారం.పూజలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారికి అభిషేకించి పలు రకాల పుష్పాలతో , తమలపాకులతో అలంకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు పుష్ప ఫల ప్రసాదాల వినియోగం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ శ్రీరామ సేవా కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



నల్లమాడ, మేజర్ న్యూస్ :స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కుటాలపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు, జామెట్రీ బాక్సులు, అట్టలు పంపిణీ చేసి నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చాంప్లానాయక్ తెలిపారు. 40మంది విద్యార్థులకు ఉచితం గా అదే గ్రామానికి చెందిన రవి నాయక్.( టుర్రు) అందజేసినట్లు తెలిపారు. దీంతో విద్యా ర్థులు తల్లిదండ్రులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేయడం తన వంతు సహా యం చేయడం జరిగిందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు దాత రవినాయక్ కు అభి నందన తెలియజేశారు.

## ఘనంగా శ్రీ కోదండ స్వామి ఆలయంలో పూజలు

అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలి కోట గ్రామంలో వెలసిన శ్రీ సీతారామ, లక్ష్మణ ఆంజనేయస్వాముల ఆలయంలో, శిరిడి సాయిబాబా, శ్రీ చౌడేశ్వరి ఆలయం, మహమ్మద్ బాద్ పిచ్చిలి కొండ వీరా%శీ%జనేయ స్వామి, బిల్లూరు శ్రీ లక్ష్మి నర సింహ, అమడగూరు పంచముఖ ఆంజ నేయ స్వామి, జేకే పల్లి శిరిడి సాయి బాబా దేవాలయాల్లో నాల్గవ శనివారం ఆయా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఘనంగా పూజలు నిర్వహించారు. గ్రామస్తులు స్వాము లవారికి నూతన వస్త్రాలు ధరించి వివిధ రకాల పుష్ప లతో ఆలయ పూజారి గురు దత్తు ప్రసాద్ మంజునా థబాబు స్వామిలవారికి అలంకరించి పూజలు నిర్వహించి విచ్చేసిన భక్తదులకు పంచామృతం, తీర్థ ప్రసా దాలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమం లో దొనకొండ వెంకట రమణ కుటుంబ సభ్యులు, వెంగలమ్మ చెరువు గ్రామం ప్రధాన ఉపాధ్యా యులు దొనకొండ గంగులప్ప, దంపతులు దొనకొండ లక్ష్మి నారాయణ దంపతులు ఆయా గ్రామ భక్తదులు తదిత రులు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.



# నేత్ర వైద్య శిబిరాలు ఏర్పాటు అభినందనీయం

**– మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: ప్రతి మనిషికి కళ్ళు ఎంతో ప్రధానమైనవని మన జీవితాలకు ఆ నేత్రాలే వెలుగులని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని మాజీ మంత్రి పేర్కొన్నారు.పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి గ్రామంలో ప్రభాత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సహకారంతో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి మనిషికి నేత్రాలు ఎంతో ముఖ్యమైనవి అన్నారు. మనిషికి కళ్ళు లేకపోతే జీవితమంతా అంధకారమే అన్నారు. బెంగళూరుకు చెందిన మంజునాథ నేత్రాలయం వారి సహకారంతో జగరాజుపల్లికి చెందిన ప్రభాత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్యులు అనిల్ కుమార్ ,సికిందర్ తోపాటు మరికొంత మంది వైద్య బృందం సుమారు 127 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి ఆరోగ్య వైద్య శిబిరాలు అందించేందుకు యువత ముందుకు రావాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.



అనంతరం సంస్థ ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ కంటి ఉచిత వైద్య శిబిరానికి 127 మంది హాజరయ్యారని, వీరిలో 37 మందికి కంటి వైద్య చికిత్సలు అవసరమని గుర్తించి వీరిని చికిత్స నిమిత్తం బెంగళూరులోని మంజునాథ నేత్రాలయ ఆసుపత్రికి పంపిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజునాథ నేత్రాలయ వైద్యులు మరియు స్కాట్లాండ్ , దక్షిణాఫ్రికాకు చెందిన అంగీలా డిక్సన్ , లలిత అనూఫ్ ,రేఖ, జగరాజుపల్లికి చెందిన టిడిపి నాయకులు మురళి ధర్ రెడ్డి, కూటమి పార్టీల నాయకులు కన్వీనర్ విజయ్ కుమార్, శ్రీరామ్ రెడ్డి ,బొమ్మయ్య ,శ్రీరాం నాయక్, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల సేవలకు విశిష్ట ప్రతిభా పురస్కారం

కొత్తచెరువు, మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా వ్యాప్తంగా వినియోగదారులకు సేవలు దించినందుకు విశిష్ట ప్రతిభ పురస్కార అవార్డు అందుకు న్నట్లు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్య దర్శి సురేష్ కుమార్ తెలియజేశారు. శనివారం శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లో జరిగిన 79 స్వతంత్ర దినోత్సవ వేడుకలు పురస్క రించుకొని వివిధ రంగాలలో ప్రతి భ కనబరిచిన వారికి ప్రతిభ పురస్కార అవార్డులు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా అవార్డును అందుకు న్నట్లు సురేష్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వినియోగదారుల సంఘాలను నిర్వీర్యం చేశాయని , కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు, వినియోగ దారుల వ్యవహారాల కమిషనర్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటు వంటి వినియోగ దారుల



సంఘాలను గుర్తించి వారికి ప్రతిభా పురస్కార్ అవార్డుల ను ప్రధానం చేయా లని ఒక ప్రత్యేకమైన జీవో జారీ చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ షిర్డీ సాయి హైస్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని పంచాయతీరాజ్ కార్యాలయ సమీపాన ఉన్న శ్రీ షిరిడి సాయి హైస్కూల్ నందు శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను పాఠశాల కరెస్పాండెంట్ పసుపులేటి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరస్పాం డెంట్ జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ పసుపులేటి సూర్య తేజ కృష్ణాష్టమి విశిష్టత గురించి వివరిం చారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థుల తల్లిదండ్రులు, తమ చిన్నారులకు శ్రీకృష్ణుని, బాలరామ, రాధా, రుక్మిణి, సత్యభామ, గోపికల వేషధారణ గా వించి మురిసిపోయారు. రాధాకృష్ణ లపాటలకు నృత్యం చేశారు. చివరిగా ఉట్టి కొట్టు కార్యక్రమం నిర్వ హించడం అందరి ని ఆక ర్షించింది. కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి పెద్దవడుగూరు చింతలచెరువు తిమ్మాపురం బంధార్లపల్లి తదితర గ్రామాల్లో శ్రీకృష్ణుడి విగ్రహాలను పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు ఆచరించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కృష్ణుడి చిత్రపటాలను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు చేపట్టగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు

## హెంజేరు సిద్దేశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి ఉమాదేవి

అమరాపురం మేజర్ న్యూస్: మండల పరిధిలోని పురాతన ప్రసిద్ధిగాంచిన శ్రీ శైవ క్షేత్రం హేమావతి గ్రామంలో వెలసిన శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి ని శనివారం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఉమాదేవి శ్రావణ శనివారం కావడంతో మరియు కుటుంబ సభ్యులు దర్శించుకుని అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలానే ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరే గౌడు వారికి ఆధారంగా స్వాగతించి స్వామివారికి అభిషేకం, అర్చనలు, పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేరిట పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్ ఆలయ గౌరవ మర్యాదల ప్రకారం ఎమ్మెల్యే సతీమణి కి వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుమారస్వామి పంచాయతీ అధ్యక్షుడు తిప్పజ్జ వారి సన్నిహితులతో కలిసి ఆమె చేత కొబ్బరి మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు రామచంద్రప్ప, మండల క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి పంచాయతీ కన్వీనర్ తిప్పజ్జ, మాజీ ఎంపిటిసి శివకుమార్, గౌడ రంగప్ప, శ్రీనివాస్ యాదవ్, నరసింహ నాయక, మట్టి తిమ్మన్న, మీనాక్షి రామిరెడ్డి , తెలుగుదేశం పార్టీ మహిళలు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రం తరలింపునకు రంగం సిద్ధం..!

## - గుట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు.. - స్థానికులలో తీవ్ర ఆందోళన..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంగా ఉన్న పుట్టపర్తిని హిందూపురం కు తరలించడానికి రంగం సిద్ధమైనట్లు తెలిసింది. హిందూపురం కేంద్రంగా శ్రీ సత్యసాయి జిల్లా ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం సన్నాహాలు చేపట్టినట్లు తెలిసింది. శ్రీ సత్యసాయి జిల్లా పేరుతో హిందూపురం కేంద్రంగా జిల్లాను మార్చడానికి దాదాపు ప్రయత్నాలు పూర్తయినట్లు సమాచారం. జిల్లా కేంద్రంలో అవసరమైన కార్యాలయాల కోసం అధికారులు ఇప్పటికే కొన్ని భవనాలను గుట్టుగా పరిశీలించినట్లు సమాచారం. నూతన జిల్లాల కేంద్రాల మార్పు, జిల్లాల పేర్లు, సరిహద్దు ప్రాంతాలను చక్కబెట్టడానికి ప్రభుత్వం ఇప్పటికే ఓ కమిటీని ఏర్పాటు చేసింది. మూడు రోజుల క్రితం కమిటీ సమావేశమై పలు అంశాలపై చర్చించింది. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన కలెక్టర్ కార్యాలయంతో పాటు, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్, ఐసిడిఎస్ కార్యాలయాలతో పాటు పలు కార్యాలయాల ఏర్పాటు కోసం సంబంధిత శాఖ అధికారులు పలు భవనాలను పరిశీలించినట్లు తెలిసింది. ఈ ఏడాది డిసెంబర్ లోపు జిల్లా




కేంద్రాన్ని హిందూపురం కు ఎట్టి పరిస్థితిలోనూ తరలించాలనే పట్టుదలతో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. కొద్ది నెలల నుంచి పుట్టపర్తి కేంద్రంగా ఉన్న శ్రీ సత్యసాయి జిల్లాను హిందూపురం కు తరలిస్తున్నారన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో స్థానికులు కొంత ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు జిల్లా కేంద్రం తరలింపునకు సంబంధించిన విషయాలు ఎక్కడా చర్చించకుండా గుట్టుగా వ్యవహరిస్తుండడంతో ప్రజలలో ఆందోళన నెలకొంది. జిల్లా కేంద్రం తరలింపు విషయాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎక్కడ ప్రస్తావించకుండా ఉండడం గమనార్హం. గత వైకాపా ప్రభుత్వంలో 2022 ఏప్రిల్ 4 తేదీ శ్రీ సత్య సాయి జిల్లా పేరుతో పుట్టపర్తి కేంద్రంగా ఏర్పాటు అయిన జిల్లాను మూడు సంవత్సరాల తర్వాత హిందూపురం కు తరలించడానికి ప్రయత్నాలు జరుగుతుండడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పుట్టపర్తి కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయడానికి శ్రీ సత్య సాయి బాబా సోదరుడు ఆర్ వి జానకి రామయ్య దశాబ్దాల పాటు కృషి చేశారు. జిల్లా కేంద్రం ఏర్పాటు కోసం పుట్టపర్తి పట్టణంతో పాటు సమీప ప్రాంతాల ప్రజలు అనేక రోజులు ఆందోళన నిర్వహించారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షల మేరకు గత ప్రభుత్వం శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంగా ఏర్పాటుచేసిన జిల్లా కేంద్రాన్ని పుట్టపర్తి నుంచి తరలింపునకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తుండగా ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంపై ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతుంది. శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు మధ్యలో ఉన్న పుట్టపర్తిని జిల్లా కేంద్రంగా గతంలో ఎంపిక చేస్తే, కర్ణాటక రాష్ట్రానికి అతి చెరువులో కల హిందూపురం ను జిల్లా కేంద్రంగా మార్చడానికి ప్రయత్నాలు జరుగుతుండడం సర్వత్రా ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

## - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక గీతా మందిరం లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. శ్రీకృష్ణ ప్రతి మకు ప్రత్యేక అలం కరణ అభిషేకాలు, అర్చనలు, మంగళ హారతులు, ధూప దీప నైవేద్యాలను సమ ర్పించారు. ఆహ్వానం మేరకు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దాదెం వెంకట శివారెడ్డి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పూల మాలలు వేసి ఘనం గా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు అందుకు న్నారు. దుశ్యాలు వలతో ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు సన్మానిం చారు. అనంతరం ఎమ్మెల్యే ప్రసంగిస్తూ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనడం ఆనంద దాయకంగా ఉందని, శ్రీకృష్ణులు వారి ఆశీ స్సు లతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందదాయకంగా ఉండాలని ఆకాంక్షించారు. భక్తాదు లకు ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో కన్వీనర్ రాజశేఖర్ బాబు, తనకల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు, సింగల్ విండో మాజీ ప్రెసిడెంట్ ఎద్దుల అంజనప్ప, గ్రామ కమిటీ అధ్య క్షులు బూచుపల్లి నరసింహారెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ భాస్కర్ రెడ్డి, కిరణ్ నాయుడు, బూత్ ఇంచార్జ్ షేక్ సుభహాన్, కిష్టప్ప, శ్రీరాములు, గిలిట్ వెంకటరమణ, వేణు, రాజు, నాగార్జున, శరణ్య రెడ్డి, కుశాల్ రెడ్డి, జీవన్ లతోపాటు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
వజ్రకరూరు, విడపనకల్లు



## శ్రీకృష్ణుని కృపతో ప్రజలు సుఖశాంతులతో జీవించాలి..

### - మంత్రి సత్య కుమార్ యాదవ్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ధర్మ పరిరక్షణ, దుష్ట శిక్షణ, శిష్ట పరిరక్షణ కు, భగవంతుడు పలు అవతారాలు ఎత్తడం జరిగిందని, అందులో మానవమాత్రునిగా జన్మించిన పరమాత్మ శ్రీకృష్ణుని దివ్య ఆశీ స్సులతో ప్రజలందరూ శాంతి సామరస్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. స్థానిక ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భం గా స్థానిక బస్సు షెల్టర్లు ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుని విగ్రహాన్ని శనివారం మంత్రి సత్య కుమార్ యాదవ్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. యాదవ సంఘం నాయకుల కోరిక మేరకు కదిరి నుండి అనంతపురం వెళుతున్న మంత్రి సత్య కుమార్ ముది గుబ్బకు విచ్చేసి శ్రీకృష్ణుని సందర్శిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, సోమల ప్రకాష్, కోట్ల బాబి, ప్రకాష్, ఎంపీటీసీ మంజునాథ, గంగాధర రెడ్డి,హిందూ జ్ఞాన వేదిక సభ్యులు. పాల్గొన్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్న జీవితం యువతకు స్ఫూర్తిదాయకం..

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు ఉద్యమ కారకుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమం, జమీందారీ వ్యతిరేక పోరాటం, హరిజన సేవ, మద్యపాన నిషేధం వంటి రంగాల్లో లచ్చన్న చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై ఆయన జీవితాంతం శ్రమించారని గుర్తుచేశారు. ఆయన చూపిన ఆత్మీయత, త్యాగం, పోరాటస్ఫూర్తిని యువత తమ జీవితాలలో ఆచరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముందుగా కలెక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి సూర్యనారాయణ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ అధికారి రాజేంద్రనాథ్ రెడ్డి, ఏపీఎంఐపీ పీడి సుదర్శన్, సమాచార శాఖ సహాయ సంచాలకులు వేణుగోపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.

## సర్దార్ గౌతు లచ్చన్న జయంత్యోత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షనీయం

### - ఈడిగ సంఘం నాయకులు



కదిరి, మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర సమరయోధులు గీత కులాల ఆరాధ్య దైవం గౌతు లచ్చన్న 116వ జయంతోత్సవాలను కూటమి ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షనీయమని టిడిపి ఈడిగ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్, డైరెక్టర్ మనోహర్ గౌడ్ లు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం ఈత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 340 షాపులను కేటాయించిందని గీత కార్మికులకు కూటమి ప్రభుత్వం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం బార్ ఏర్పాట్లు సైతం ఈత కార్మికులకు10 శాతం కేటాయించడం హర్షనీయమని తెలిపారు. అలాగే కదిరి నియోజకవర్గంలో ఈడిగా, గీత కార్మికుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగేంద్ర గౌడ్, రామంజి గౌడ్, సరోజమ్మ, శంకరప్ప గౌడ్, బాబు గౌడ్ ,శ్రీనివాసులు, అరుణమ్మ తది తరులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

### జాతీయ మానవ హక్కుల

## పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో వనం మనం కార్యక్రమం

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** జాతీయ మానవ హక్కుల సీఈవో రామచంద్ర నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు బిఎన్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు రాయదుర్గం పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ సభ్యులు రాయలసీమ జోన్ సెక్రెటరీ కావలి ఈశ్వర్, అనంతపురం జిల్లా అడిషనల్ సెక్రెటరీ, కే రాజశేఖర్ రెడ్డి, జోనల్ ఎడ్యుకేటివ్ మెంబర్ బి సుధా మోహన్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఎం రుద్ర, గుమ్మగట్ట మండల అధ్యక్షులు కే లక్ష్మీ కాంత్ రెడ్డి, గుమ్మగట్ట జనరల్ సెక్రెటరీ టి శివ, గుమ్మగట్ట మండల జనరల్ సెక్రెటరీ ఆనంద్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ గోవిందు, బొమ్మనహల్ ప్రెసిడెంట్ వై రాముడు, డి రెహల్ ప్రెసిడెంట్ వి మల్లయ్య, రాయదుర్గం తాలూకా ఇంచార్జ్ బి లక్ష్మణ వనం మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ వనం మనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయలసీమ జోన్ సెక్రెటరీ కావలి ఈశ్వర్, రాయదుర్గం తాలూకా ఇన్చార్జి బి లక్ష్మణ్, జోనల్, కనేకల్ ప్రెసిడెంట్ బి వెంకటేషులు ఎగ్జిక్యూటివ్ నెంబర్ బి సుధా మోహన్, అనంతపురం జిల్లా అడిషనల్ సెక్రెటరీ కే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలతో పాటు, సామాజిక అసమాన తలను రూపమాపడానికి జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ పనిచేయాలని పిలుపునిచ్చారు. మానవ



హక్కుల పరిరక్షణ సమితి ఆవిర్భవించి ఐదు సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా వనం మనం కార్యక్రమంలో భాగంగా జూనియర్ కాలేజ్ మైదానంలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. అనంతరం రూరల్ సి వెంకట రమణ మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ గత ఐదు సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు, ప్రజలకు రక్షణ కల్పిస్తూ, ప్రతి కార్యాలయంలో ప్రజా సమస్యలపై జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ప్రజల కోసం పరితపిస్తుందనన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ మున్సిపల్ ఉపాధ్యాయులు వన్నూరు స్వామి, సోషల్ మీడియా చక్రవర్తి, ఉపాధ్యాయులు నీరుకంటి శ్రీనివాసులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చును

**- టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్త్రీ శక్తి పథకం పేరుతో మరో సూపర్ సిక్స్ హామీని అమలు చేయడం జరిగిందని, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం ఉదయం బెలుగుప్ప ఎన్టీఆర్ సర్కిల్ లోని బస్టాండ్ నందు స్థానిక టిడిపి నాయకులు మహిళలతో కలసి స్త్రీ శక్తి పథకం ద్వారా (అనంతపురం వెళ్లే) ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో బాగంగా ప్రజలకు ఇచ్చిన హామీని ఆగస్టు 15 శుక్రవారం సాయంత్రం నుండి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. స్త్రీ శక్తి పథకం పేరుతో మరో సూపర్ సిక్స్ హామీని అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రము ఎన్ని కష్టాల్లో ఉన్నను, ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నాను ప్రజల కోసం కూటమి ప్రభుత్వం ప్రతి హామీ నిలుపుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం బస్సులో మహిళలు



ఫ్రీ టికెట్ తో ప్రయాణం చేశారు. స్త్రీ శక్తి పథకం కింద ఉచితంగా బస్సు ప్రయాణం ప్రారంభించినందుకు మహిళలు సంతోషం వ్యక్తపరిచారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కంచరాముడు, నాయకులు ధనుంజయ రెడ్డి, రుద్రయ్య, ఎం ధనంజయ, అనిల్ కుమార్, మంజు, అంగడి శ్రీరాములు, బైనే నారాయణస్వామి, ప్రయాణికులు పాల్గొన్నారు.

## శ్రావణి తల్లిదండ్రులను పరామర్శించిన వైసీపీ మహిళా నాయకులు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో గురువారం ఆత్మహత్య చేసుకున్న బోయ శ్రావణి కుటుం బాన్ని, వైసిపి మహిళ నాయకులు శనివారం పరామర్శించారు. పోలీ సులు ఆ అమ్మాయికి న్యాయం చేయలేదన్న, శ్రావణి ఆడియో క్లిప్పింగ్ లు విన్నవారు. ఎవరికైనా గుండె తరుక్కుపోతుందన్నారు. ఆ కుటుంబానికి వైసిపి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు తెలిపారు. పరామర్శించిన వారు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బిక్కి నాగలక్ష్మి హరి, రిజ్వానా, కాంతమ్మ, లక్ష్మీదేవి, మంజుల, కుందుర్పి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తింపు తెస్తాం

**జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంకు 2019 ఆగస్టు 16వ తేదీన గుర్తింపు వచ్చిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ మరియు ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ ఆదేశాలతో జిల్లా కేంద్రమైన పుట్టపర్తి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్ రెడ్డి పాలేల రామాంజనేయులు యాదవ్ అధ్యక్షతన శనివారం జెండా ఎగరవేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నాము. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నేటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి గుర్తింపు వచ్చి ఆరు సంవత్సరాల పూర్తయ్యిందని ఈ ఆరు సంవత్సరాల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యూనియన్ తరపున అనేక ఉద్యమాలు చేసి విజయం సాధించడం జరిగిందని చెప్పారు. నాలుగో తరగతి ఉద్యోగి నుండి గ్రూప్ వన్ అధికారుల వరకు అన్ని కేడర్ల ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం లో కొనసాగుతున్నారని అన్నారు. ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన యూనియన్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తున్నామని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు. యూనియన్ గుర్తింపు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జెండా ఆవిష్కరణతో పాటు “రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం” కార్యక్రమాన్ని విజయవంతం చేయడం యొక్క అవశ్యకతను కార్యదర్శి రామాంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గోవిందప్ప, బెస్తరవి, ముసలి రెడ్డి, సహా కార్యదర్శి కిషోర్, వివిధ తాలూకాల అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సై శివకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా బెలుగుప్ప మండలం ఎస్సై శివ బెలుగుప్ప మండల ప్రజలకు విధి నిర్వహణలో నిజాయితీగా, అసాంఘిక శక్తులు పట్ల, పేకాట, మట్కా జూదం, మహిళల పైన, విద్యార్థినీల పైన దాడులు దౌర్జన్యాలు అరికట్టడంలో అస్పృశ్యత అంటరానితనం రూపుమాపడంలో ప్రజలకు అందించిన సేవలను గుర్తించి, అనంతపురం జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రం అందుకున్న శుభ సందర్భంగా వారికి ఎమ్మార్పీఎస్ అనంతపురం శ్రీ సత్య సాయి ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరిన్ని మెరుగైనసేవలు అందించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, బెలుగుప్ప మండల ఎస్ఐ శివ కి మరొకసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముట్టాల వ్యవసాయ సహకార సమితి చైర్మన్‌కు ఘన సన్మానం





**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం ముట్టాల ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ చైర్మన్ గా గంతి లింగన్న ఎన్నికైన శుభ సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మదిగుబ్బ మండల నాయకుల ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ గంతి శ్రీనివాసులు, మాజీ కన్వీనర్ పలమాసి సూర్యనారాయణ, మదిగుబ్బ గ్రామ కమిటీ సీనియర్ నాయకులు, సీనియర్ నేతలు గాలి మిషన్ నరసింహులు, ఆదెప్ప, అక్కులన్న సోషల్ మీడియా ఇన్చార్జ్ ఐటిడిపి ఉజ్జినప్ప తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో జన సేవాదళ్ శిక్షణ



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని ఎంజీఎం గ్రౌండ్ నందు సిపిఐ ఆధ్వర్యంలో జన సేవాదళ్ కోచింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 20 నుండి 25 వరకు ఒంగోలు నందు సిపిఐ రాష్ట్ర మహాసభలో జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ రెడ్ ఆర్మీ జన సేవాదళ్ కార్యక్రమాన్ని సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర జనసేవదాల్ కన్వీనర్ మురళి హాజరై సిపిఐ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ తీసుకున్న 50మంది కార్యకర్తలు రాష్ట్ర మహాసభలు ఒంగోలు నందు ఈ నెల 20 నుండి 25వరకు జరుగు మహాసభలలో ఈ రెడ్ ఆర్మీ వాలంటీర్లు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ బాషా, సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, కార్యవర్గ సభ్యులు బాబు, చౌలూరు రవికుమార్, మారుతి రెడ్డి, చాంద్ బాషా, సమివుల్లా, చలపతి, జబివుల్లా, అన్సార్, ఇమ్రాన్, సురేష్, ఏఐఎస్ఎఫ్ ఆదర్శ్, అశోక్, ఆఫ్నాన్, యశ్వంత్, కిరణ్, వంశీ, అజయ్, ఏఐవైఎఫ్ నాయకులు జిలాన్, జియా, లింగప్ప, నాగేంద్ర, పైరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి శ్రావణశనివారం నాగులకు ప్రత్యేక పూజలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని ఉరవకొండ రోడ్ ఉన్న చిన్ననాగులకు శ్రావణమాసం చివరి శనివారం ఉరవకొండ రోడ్డు యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడు చిన్న నాగుల కట్ట వద్ద శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో ఉరవకొండ రోడ్డు యువత కాలనీ వాసుల ఆధ్వర్యంలో నాగుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఆర్డిటి సంస్థ ఎఫ్‌సిఆర్‌ఏను రెన్యువల్ చేయాలని శాంతియుత ర్యాలీని విజయవంతం చేయండి

నల్లమాడ, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంత సత్య సాయి జిల్లాల్లో వేలాది మందికి పునర్వాసం కల్పించిన ఆర్డిటి సంస్థ కు సంబంధించిన ఎఫ్ సిఆర్‌ఏ ను రెన్యూవల్ చేయాలని కోరుతూ ఈ నెల 18 వ తేదిన వేలాది మందితో శాంతియుత ర్యాలీని విజయ వంతం చేయా లని కొండ కిందతండా గ్రామానికి చెందిన నారాయణస్వామి నాయక్ (చిన్న) పిలుపునిచ్చారు. ఈ సందర్భంగానే మండ లంలోని అన్ని గిరిజన తండాలలో పర్యటించి 18 తేదీన నిర్వహించే శాంతి త ర్యాలీని విజయవంతం కోసం అవగాహన కల్పిస్తు న్నట్లు తెలిపారు. అందుకోసం ఆయా బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, ఆర్డిటి సంస్థ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేసే విధంగా నాయ కులు పై ఒత్తిడి తీసుకువచ్చేందుకు కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈనెల 18 వ తేదిన అనగా సోమవారం ఆర్ డిటి కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యా లయం వరకు శాంతి యుత ర్యాలీ బడుగు బలహీన వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో రాజేంద్ర నాయక్( అప్పల), చంద్రి నాయక్, బోజ్జే నాయక్, ఆయా గ్రామాల గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం పథకం ప్రవేశపెట్టి మహిళలు తన అభి మానాన్ని చాటుకున్న మహోన్నత వ్యక్తిని తెదేపా నాయకులు కొనియాడారు. నల్ల మాడలోనే సత్యమ్మ సర్కిల్లో సత్యమ్మ దేవతకు మొదటి పూజలు చేసి తర్వాత కూటం ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం పథకం ప్రారంభం కావడంతో చిత్రప టానికి పాలాభిషేకం చేసి ఆర్టీసీ బస్సు ముందు నిలిచి ప్రయాణికులకు మహిళలకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, పుట్ల రవీంద్ర,శివ ప్రసాద్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ కే.లక్ష్మన్న, డైరెక్టర్ నాగే నాయక్, అబ్బాస్ ఖాన్, నితీష్ కుమార్ నాయక్ (సోను) అరవింద్ బాబు, బాబావాలి, పొరకల ప్రకాష్, మస్తా న్ వలీ, రవికుమార్, దామోదర్, కే కిరణ్ కుమార్, పూల రామ య్య, బాలిరెడ్డి, రవీందర్ నాయక్, అగ్గి రాముడు, నరసిం హులు, రామప్ప, రాము, మహిళా నాయకురాలు మణి కుమారి, నాయకులు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం ఆర్.పిఎస్ఆర్‌పిఎస్ఐ కే.వెంకటేష్ తెలియజేయడము ఏమనగా నిన్న రాత్రి 12:40 నిమిషాలకు మునుపు ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు సుమారు 35 నుండి 40 సంవత్సరములు కలిగి ఉండి, నలుపు మరియు నీలం రంగు కలిగిన హాఫ్ టీ షర్టు, సిమెంట్ కలర్ ప్యాంటు ధరించి ఉండి వెంకటంపల్లి – ఖాదర్ పెట్ రైల్వే స్టేషన్ల డౌన్లైన్ రైల్వే ట్రాక్ మధ్యలో చచ్చిపడి ఉండినాడు. ఇతని ఊరు పేరు వివరములు ఇంకా తెలియ రాలేదు. దర్యాప్తు భాగంగా అనంతపురం రైల్వే పోలీస్ వారు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, మార్చురీ రూమ్, అనంతపూర్ కు తరలించడం జరిగినది. ఎవరైనా ఇతనిని గుర్తుపట్టిన యెడల ఈ క్రింది నెంబర్ కు ఫోన్ చేసి తెలపవలసిందిగా కోరడమైనది. సెల్ నెంబర్. 9441445354 వివరాలు తెలియజేయండి.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం..

### – ఘనంగా సంఘం ఆవిష్కరణ వేడుకలు...
### – ప్రభుత్వం ఉద్యోగుల అభ్యున్నతికి కృషి చేయాలి.. – ఏ.పి.జి.ఏ , జిల్లా శాఖ

అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పట్ల అవగాహన చేసుకుని వాటిని పరిష్కరించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ ( ఏపీజిఏ) సంఘం ప్రధాన లక్ష్యమని అనంతపురం జిల్లా సంఘం అధ్యక్షుడు గోపికృష్ణ ప్రధాన కార్యదర్శి రాము నాయక్ వెల్లడించారు. శనివారం ఉదయం స్థానిక జడ్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న జిల్లా సంఘం కార్యాలయంలో ఆ సంఘం యొక్క 7 వ వార్షిక ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కార్యాలయంలో జెండా ఆవిష్కరణ గావించి సంఘం నాయకులు సంయుక్తంగా జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఉద్యోగుల సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అన్ని జిల్లాలలో నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సంఘం ద్వారా పరిష్కరించుటకు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర సంఘంఅధ్యక్షులుసూర్యనారాయణ నేతృత్వంలో ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను రూపొందించి వాటిని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మధ్యకాలంలో జరిగిన ఉద్యోగులబదిలీప్రక్రియలో తమ సంఘం ప్రముఖ పాత్ర వహించి ప్రభుత్వంతో న్యాపరమైన విధానాలతో బదిలీలు , పదోన్నతుల కల్పన తదితరఅంశాలలోసేవలందించడం జరిగిందన్నారు. తమ సంఘం గుర్తింపు కారణంగా వివిధ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు అన్ని విధాల మేలు జరిగిందని పేర్కొన్నారు. ఉద్యోగుల హక్కుల సాధనలో రాజీ పడే ప్రసక్తే ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఉద్యోగ వర్గాలకు తమ వంతు సహాయ సహ కారాలు అందిస్తామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అయినప్పటికీ చాలా వరకు సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని సుమారు రూ. 35 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని, పెన్షనర్ల పరిస్థితి మరింతగా దయనీయంగా మారిందని , సిపిఎస్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు ఇంతవరకు పరిష్కారం కాలేదని ప్రభుత్వం న్యాయపరంగా సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. జిల్లాలోని ఉద్యోగులకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి వస్తే వాటినిపరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. గత ఆరు సంవత్సర కాలంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ సంఘం ద్వారా అనేక ఉద్యమాలు చేసి హక్కులను సాధించుకోవడం జరిగిందన్నారు. అంతేగాక మరి ముఖ్యంగా నాలుగవ తరగతి ఉద్యోగి నుండి గ్రూప్ వన్ అధికారుల వరకు అన్ని క్యాడర్లఅధికారులు మరియు ఉద్యోగులు



తమ సంఘంలో కొనసాగుతున్నట్లుపేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకునే క్రమంలో అన్ని ఉద్యోగ సంఘాలతో సమన్వయ సహకారాలతో పనిచేస్తామన్నారు. పెండింగ్ లో ఉన్న బకాయిలపై స్పందించి వెంటనే వాటిని మంజూరు చేసి ప్రభుత్వం ఉద్యోగుల అభ్యున్నతికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు గోపి కృష్ణ కోరారు. రానున్న రోజుల్లో సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాము నాయక్ మాట్లాడుతూ 2019 ఆగస్టు 16న తమ సంఘంఆవిర్భావం జరిగిన నేపథ్యంలోకార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. గత ఎన్నికలకు ముందు ఉద్యోగులకు సంబంధించి మ్యానుఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి, డిఏలు, సరెండర్ లీవ్ , సిపిఎస్, ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, పెన్షనర్లకు పెండింగ్ బకాయిలు తదితర విషయాలలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని తెలిపారు.

రాష్ట్ర సంఘం ఆదేశం మేరకు జిల్లా వ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలను అవగాహన చేసుకునివాటిపరిష్కరించేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగులతో కలిసి ఆత్మీయ కలయికగా " రండి..."టీ తాగుతూ " ఉద్యోగుల సమస్యలపై "చర్చించుకుందాం" అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి వివిధ ప్రభుత్వ ఉద్యోగులను కలిసిఉద్యోగులలోఆత్మస్థైర్యాన్ని నింపినట్లు తెలిపారు. తమ సంఘం ద్వారా ఉద్యోగుల్లో దాగి ఉన్న అభద్రతాభావాన్ని తొలగించి వారి ఆర్థిక ప్రయోజనాల చెల్లింపులు, బకాయిల మంజూరు ఇతరత్రా సమస్యలనుపరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి రాము నాయక్, మహిళ నాయకురాలు సాంబశివమ్మ, సుజాత... సిటీ యూనిట్ అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, ట్రెజరర్ మౌలా సాబ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు నాగరాజు, ఈశ్వరయ్య సింగనమల తాలూకా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కల్యం బాల మేధావిలో శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు

### – పాఠశాలలో ఆకట్టుకున్న ఉల్లాస భరిత ఉట్టి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలం లోని కల్యం గ్రామంలో ఉన్న బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో భగవద్గీత తో ప్రపంచానికి దిశా నిర్దేశం చేసిన జగద్గురువు శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణుని విగ్రహానికి బాల మేధావి యాజమాన్యం పూజా కార్యక్రమం నిర్వహించి శ్రీకృష్ణుడు గోపికలు వేషధారణలో వచ్చిన చిన్నారులకు హారతినిచ్చి కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. శ్రీకృష్ణుడు గోపిక, యశోద వేషధారణలో ఉన్న చిన్నారులు పలువురు చూపురులను కట్టిపడేసింది. తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యాంతం ఉల్లాసపరితంగా నిర్వహించుకోవడం జరిగింది కార్యక్రమం చిట్ట చివరి భాగంలో శ్రీకృష్ణుని వేషాధారణలో వచ్చిన చిన్నారులచే ఉత్తి కొట్టించి కార్యక్రమాన్ని ముగించడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ ఎం. వన్నూరు స్వామి , గ్రామ సర్పంచ్ పుష్పావతి నాగరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## జెవివి జిల్లా మహాసభను జయప్రదం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గుత్తిలో పట్టణంలో ఆదివారం నిర్వహించే జన విజ్ఞాన వేదిక 18వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని నగర అధ్యక్ష,కార్యదర్శులు ప్రసాద్ రెడ్డి,తిరుపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గుత్తి పట్టణంలోని పద్మ వాణి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జరుగుతున్న ఈ మహాసభకు మాజీ ఎమ్మెల్సీ,జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్,మాజీ రాష్ట్ర అధ్యక్షులు రంగన్న,తో పాటు గేట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ కరస్పాండెంట్ వి.కె. పద్మ హాజరవుతున్నట్లు వారు తెలిపారు.జిల్లావ్యాప్తంగా గత జిల్లా మహాసభ నుండి ఇప్పటివరకు జెవివి అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్ కర్తవ్యాలను, నిర్ణయించుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా నలమూలల నుండి ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.

## జమ్మాని పల్లెలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..



మడకశిర మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల జమ్మాని పల్లి గ్రామం లో శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా..కృష్ణాష్టమి వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా..కృష్ణ వేశాధారణ లో పిల్లలకు చిన్ని కృష్ణుడిగా అలంకరించి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్టి కొట్టె ఆటలు పాటలను ఆలకిస్తూ కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని రంగస్వామి నగర్ లో సిపిఎం ఆధ్వర్యంలో ఐ మిత్రా విజన్ సెంటర్ సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శనివారం ఐ మిత్ర విజన్ సెంటర్, రంగస్వామి నగర్ లో నిర్వహించిన ఐ క్యాంపుకు సిపిఎం నగర కార్యదర్శి వి. రామిరెడ్డి, ఐ మిత్ర విజన్ సెంటర్ వ్యవస్థాపకాలు పులిపాటి గోపాల్, ఐ మిత్ర విజన్ సెంటర్, కో ఆర్డినేటర్ నాగరాజు తదితరులు హాజరై ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో వచ్చిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి శుక్లాలు అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని ఐ మిత్ర విజన్ సెంటర్ నిర్వాహకులు అన్నారు. మనిషికి కంటి చూపు ఎంతో అవసరమని, ఆరోగ్యంతో పాటు కళ్ళ సంరక్షణకు ఆకుకూరలు, కూరగాయలు తినాలని, యోగ, వ్యాయామం ఎంతో అవసరమని తెలిపారు. వైద్య శిబిరం నిర్వహించిన సిపిఎం నాయకులకు కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు. సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ ఐ మిత్ర విజన్ సెంటర్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగస్వామి నగర్ శాఖ కార్యదర్శి రాజు, గఫూర్,జీవా, సి పి ఎం పార్టీ నగర కార్యవర్గ సభ్యులు వెంకటనారాయణ, కాలనీ కమిటీ సభ్యులు రాముడు, ముసలప్ప, వీరన్న, పెద్ద బేబీ, దుర్గా, 47 వ డివిజన్ కార్పొరేటర్ రామచంద్ర, వెంకట రాముడు, ముసలప్ప తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్‌పై మండిపడిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : మాజీ సీఎం వైయస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్ పై శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేతగాని వ్యక్తి అని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.పరిపాలన చేతకాని, విధ్వంసక పాలకుడిగా జగన్మోహన్ రెడ్డి కి అవార్డు ఇవ్వాలని రాష్ట్ర ప్రజలు చర్చించుకుంటున్నారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ఇటీవల వైసీపీ నాయకులు సీఎం చంద్రబాబు పై అవాకులు,చవాకులు మాట్లాడటం సరికాదని అధికారం కోసం లేనిపోని మాటలు వక్రభాష్యం మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల హామీలు అన్ని అమలు చేయడం ఓర్చలేని వైసీపీ నాయకులకు నిద్రపట్టడం లేదని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఎంతమందికి పథకాలు అందాయో ప్రజల్లోకి వెళ్లి అడిగే దమ్ము వారికి ఉందా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పింఛన్ల పెంపు, దీపం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి గా బస్సు లో మహిళలు కు ఉచిత ప్రయాణం అమలు చేయడంతో వైసీపీ నాయకులు ఇండ్లలో కూర్చొని ఏడుస్తున్నారని ఆమె ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వంతోనే సుపరి పాలన సాధ్యం అవుతుందని తెలిపారు.

## జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

### - డీసీఓకు జిల్లా దళిత సంఘాల నాయకుల విజ్ఞప్తి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వైరల్ జ్వరంతో బాధపడుతున్న హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాల ( మాలుగురు) విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా దళిత సంఘాల నాయకులు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కే జయలక్ష్మికి శనివారం వినతి పత్రం అందజేశారు. సందర్భంగా సంఘాల నాయకులు మాలుగురు పాఠశాలలో అస్వస్థతకు గురై వైరల్ జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దాదాపు 20 మంది నుంచి 30 మంది విద్యార్థులు వైరల్ జ్వరం సోకిందని వైద్యులు నిర్ధారించారని, విద్యార్థులకు వైద్య చికిత్స జరుగుతోందన్నారు. అయితే పాఠశాల ఆవరణంలో అపరిశుభ్రత నెలకొవడం వల్లే విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతున్నారని, పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాల కు అత్యవసర నిధులు కేటాయించి మెరుగైన సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మెరిమెట్ల ఎల్లన్న, అప్ప స్టేట్ లీడర్, బంగి ఓబులపతి, ఎస్ఎస్సి ఫోరం మీనుగా రామాంజనేయులు, సీనా ఎమ్మార్పీఎస్ యువజన నాయకులు వారణాసి శీన, సత్యసాయి జిల్లా అప్ప అధ్యక్షులు మద్దుల చెరువు వెంకీ తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య వేడుకల్లో సీఎం చంద్రబాబు దిగజారుడు వ్యాఖ్యలా?

**- సరసమైన ధరకు నాణ్యమైన మద్యమిచ్చాం.. తాగమంటున్నావా?**

**- కూటమి తొలి ఏడాది పాలనలో సూపర్ సిక్స్ హామీలకు మంగళం**

**- రెండో ఏడాదిలో ఆంక్షలు, కోతలతో అరకొర పథకాలు**

**- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రసంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిగజారి మాట్లాడారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. “సరసమైన ధరలకు నాణ్యమైన మద్యం ఇస్తున్నామనడం సిగ్గుచేటు.. సీఎం స్థాయిలో ఉండి ఇలా మాట్లాడతారా? యువతకు మీరిచ్చే సందేశం ఇదేనా?” అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం చెందిన చంద్రబాబు ప్రతి విషయంలోనూ ప్రచార ఆర్భాటం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలిసి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తోందన్నారు. తొలి ఏడాది పాలనలో సూపర్ సిక్స్ హామీ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. రెండో ఏడాదిలో కోతలు, ఆంక్షలు పెట్టి పథకాలు అమలు ప్రారంభించారని విమర్శించారు. అన్నదాత సుఖీభవ పథకంలో 7 లక్షల మందికి కోత పెట్టారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి ఇప్పుడు ఆంక్షలు పెట్టడం దారుణమన్నారు. కనీసం తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఫ్రీబస్సు పథకం అమలు చేసినట్టుగా కూడా ఇక్కడ చేయడం లేదన్నారు. అంతర్ రాష్ట్ర సర్వీసులు, ఎక్స్‌ప్రెస్, నాన్‌స్టాప్, లగ్జరీ బస్సుల్లో ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం ఏంటని ప్రశ్నించారు. చివరకు తిరుమలకు వెళ్లేందుకు కూడా మహిళలకు అవకాశం లేకుండాపోయిందన్నారు.

చంద్రబాబు పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఐఏఎస్, ఐపీఎస్‌లు ప్రజాప్రతినిధుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారారని ధ్వజమెత్తారు. “ఇటీవల అనంతపురంలో విద్యార్థిని తన్మయి హత్య జరిగింది. ఆ రోజు పోలీసులు సకాలంలో స్పందించి ఉంటే ఈరోజు తన్మయి బతికుండేదన్నారు. రోజు పోలీసుల ఉదాసీనత కారణంగా కళ్యాణదుర్గంలో వివాహిత శ్రావణి ఆత్మహత్య చేసుకుందని, శ్రావణి మృతిపై సమగ్ర విచారణ చేయాలన్నారు.

### బాబు పాలనలో రైతుల పరిస్థితి దయనీయం

చంద్రబాబు పాలనలో రైతాంగం పరిస్థితి దయనీయంగా మారిందని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. “జిల్లాలో 2024%-%2025 ఖరీఫ్, రబీలో అతివృష్టి, అనావృష్టితో పంటలు దెబ్బతిన్నాయి. 2024 బీమా పరిహారం ఇవ్వలేదన్నారు.ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూన్, జూలై, ఆగస్టు తొలి వారం వరకు వర్షాల జాడ లేదని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇలాంటి తరుణంలో ప్రత్యామ్నాయ సాగుపై దృష్టి పెట్టరా? అని ప్రశ్నించారు. “ఖరీఫ్‌లో ఆగస్టు మొదటి వారం వరకు వర్షాలు పడలేదు. పంటలు ఎండిపోయాయి. కొన్ని చోట్ల వాడుపోయే పరిస్థితికి వచ్చింది. అయినా ప్రత్యామ్నాయ పంటల సాగు విషయంలో కనీసం ప్రణాళిక లేదు. వేరుశనగ, పత్తి, ఆముదం, కంది పంటలు పెట్టడానికి సీజన్ లేదు. ఇతర పంటలు వేసుకోవాలి. కానీ ఇంత వరకు ఒక్క సమావేశం జరగలేదు. అసలు ప్రజాప్రతినిధులు ఉన్నారా? వాళ్లకు ఆదాయం మీద ఉన్న దృష్టి రైతాంగ సమస్యలపై లేదు. ఎక్కడ చూసినా యూరియా, డీఏపీ కొరత వేధిస్తోంది. టన్నుల కొద్దీ యూరియా వస్తున్నా రైతులకు అందడం లేదన్నారు. జిల్లా కేంద్రం నుంచి అన్ని నియోజకవర్గాల్లోనూ కబ్జాల పర్వం కొనసాగుతోందని అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. “ఎక్కడ చూసినా బహిరంగంగా మద్యపానం జరుగుతోంది. హోటళ్లు, సోడా బంకుల్లోనూ మద్యం సేవిస్తున్నారు. మద్యం షాపులన్నీ ఎమ్మెల్యేల చేతుల్లో ఉండడంతో పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. ఎవరైనా.. ఎక్కడైనా ఫ్లెక్సీలు కట్టాలంటే అధికార పార్టీ నేతలు అభ్యంతరం చెబితే చాలు సీఐ స్థాయి అధికారులే వెళ్తున్నారు. ఇందుకింత దిగజారి ప్రవర్తిస్తున్నారు? అని అనంత ప్రశ్నించారు.

## పేకాట స్థావరంపై పోలీస్ దాడులు

### - ఏడుగురు అరెస్ట్, రూ.1లక్ష 2వేలు నగదు స్వాధీనం



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు రోడ్డు పెన్నా వంతెన వద్ద పేకాట స్థావరంపై సబ్ డివిజన్ ఎన్ఫోర్స్ మెంట్ బృందం దాడులు నిర్వహించినట్లు సిఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. దాడుల్లో భాగంగా ఏడుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 1లక్ష 2వేలు నగదు,3 ద్విచక్ర వాహనాలు,2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## భగత్ సింగ్ నగర్‌లో వర్షపు నీరు తొలగింపు



తాడిపత్రి, మేజర్ న్యూస్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి తాడిపత్రి పట్టణంలో పలుచోట్ల భారీగా వర్షపు నీరు చేరింది. పట్టణంలోని 30 వార్డ్ భగత్ సింగ్ నగర్ లో బాలికల వసతిగృహం నీటితో నిండుకుంది.ఈ సందర్భంగా కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున శనివారం మున్సిపల్ కార్మికులతో నిలిచిన వర్షపు నీటిని తొలగించారు.

## శ్రావణ మాసం సందర్భంగా శ్రీ శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

మడకశిర మేజర్ న్యూస్: పట్టణానికి సమీపంలో ఉన్న కర్ణాటక రాష్ట్రం పావగడ పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ శనీశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం మూడవ శనివారం సందర్భంగా శ్రీ శనీశ్వర స్వామికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఉదయం నుండి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అర్చకులు మహా మంగళ హారతిని ఇచ్చి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా భక్తుల పాలిట కొంగుబంగారంగా నిలిచి కోరిన కోర్కెలు తీర్చే శ్రీ శనీశ్వర స్వామికి ప్రతి శనివారం వేలాదిగా తరలివచ్చి భక్తులు తమ మొక్కు బడులను తీర్చుకోవడం ఇక్కడ విశేషం. భక్తులు స్వామివారికి భక్తిశ్రద్ధలతో తలనీలాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తే తమ మొక్కుబడులు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.





## ఘనంగా వాల్మీకి సంఘం అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

రాయదుర్గం, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో పేదలకు తనవంతుగా సహాయ సహకారాలు అందించి," నేనున్నా" అంటూ వెన్నుతట్టి తనవంతుగా ఆర్థిక సహాయం చేసి భరోసా ఇస్తూ, అందరి వాడుగా మన్ననలు పొందుతున్న రాయదుర్గం వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి కిష్టప్ప జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, బంధువులు, ఆప్తమిత్రులు శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీలకతీతంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ వేడుకలకు రాయదుర్గం పట్టణంతో పాటు రూరల్, గుమ్మగట్ట, డి.హీరేహాళ్ , బొమ్మనహాళ్ , కణేకల్లు మండలాల నుండి అన్ని వర్గాల ప్రజలు విచ్చేసి, పూలమాలలు, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరిని ఆయన ఆప్యాయంగా పలకరించి, ఏ సహాయం కావాలన్నా నేనున్నా అంటూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బండి కిష్టప్ప ప్రధాన సలహాదారు తలారి రాజప్ప, మీడియా సలహాదారు తలారి మల్లయ్య, న్యాయవాదులు రవిచంద్ర, సూర్య జాన్సన్, రఘునాయక్, వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు మలకన్న, సభ్యులు అజయ్ టైలర్ రఘు, తిప్పేస్వామి, లాలూ స్వామి, రుద్ర, గొల్ల గోపాల్, గాజుల భీమరాజు, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సంఘం సభ్యులు బండి నాగరాజు, ఆంజనేయులు, దేవేంద్రప్ప, తిప్పేస్వామి పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తుగా మారిన రోడ్డుకు మరమ్మతు పనులు



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొర్లేవు గ్రామ బీసీ కాలనీ నందు గత వైసిపి ప్రభుత్వంలో గుంతలుగా పడి చినుకు పడితే రోడ్డంతా చిత్తగా మారిన పట్టించుకోనే నాథుడు లేకపోయేసరికి కూటమి ప్రభుత్వ నాయకులు సమస్యకు ట్రాక్టర్ల ద్వారా మట్టి తోలి చినుకు పడితే చిత్తగా మారిన రోడ్డును మరమ్మత్తు చేపట్టారు. ఈ విషయంపై గ్రామాల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత పాలనలో ఎన్నిసార్లు నాయకులను రోడ్డు పనులు చేపట్టండి చినుకు పడితే గుంతలు మయమై మురికి గుంటగా ఏర్పడినాయని వాపోయిన పట్టించుకున్న పాపాన పోలేదని వారు తెలిపారు. అలానే ఈ బీసీ కాలనీ రోడ్డుకు సిసి రోడ్డు మంజూరు చేయుటకు నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు , మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలోనే సిసి రోడ్డు ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపినట్లు పంచాయితీ ప్రధాన కార్యదర్శి కోరేవు గోపి యాదవ్, ప్రవీణ్ కుమార్ మరియు నాగరాజు తెలిపారు. అనంతరం మరమ్మతుకు మట్టి 200 ట్రాక్టర్లు అవసరం అవుతున్నట్లు ఇప్పటికే 100 ట్రాక్టర్లు లోడ్లు తోలినట్లు తెలియజేశారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని కృష్ణా ష్టమి సందర్భంగా వివిధ గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. చిన్నారులు శ్రీ కృష్ణుని గా, బలరామ రాధా సత్యభామ గోపికల వేషధారణలో అలరించారు. చిన్నా రులు ప్రదర్శించిన సంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకు న్నాయి. అనంతరం గుండువారిపల్లిలో గణేష్ దివ్యవాణి కూతురుకు శ్రీకృష్ణ వేషం వేసి మురిసి పోయారు. అనంతరం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, గణేష్, దివ్యవాణి, గంగాధర్, శివమ్మ, కుటుంబ సభ్యులుపాల్గొన్నారు.

## ప్రశంసాపత్రం అందుకున్న అంగన్వాడి సూపర్వైజర్



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఆసుపత్రి పాలెం సెక్టార్ లో సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న ఉమాదేవి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకు న్నారు. అనంతపురం పరేడ్ గ్రౌండ్లో శు క్రవారం జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రతిభకు గుర్తింపు గా ఈ పురస్కారం లభించింది.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుపై సంబరాలు

## – సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు మహిళల పాలాభిషేకం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ ఆమెని కూడా నెరవేర్చడంతో అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీలో టిడిపి ఆధ్వర్యంలో మహిళలు ప్ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ,కార్యకర్తలు తెలుగు మహిళలు, డ్వాక్రా సంఘాల మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ప్ రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మేకల వేణుగోపాల్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల్లో ఆనందం వెల్లు విరుస్తోందని, కూటమి ప్రభుత్వం కచ్చితంగా ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలన్నిటిని నెరవేర్చే దిశగా ముందుకెళ్తుందని ఆయన తెలిపారు.



# మండల వ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలు

అమరాపురం మేజర్ న్యూస్ ఆగస్టు 16: మండల పరిధిలోని వలస, అమరాపురం, ఉదుగురు, హేమావతి గ్రామాలలో శ్రీకృష్ణ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉదయం 6 గంటలకు గంగా పూజ గోపూజ కార్యక్రమాలు యాదవ యువక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి చిత్రపటం తో పాటు కలశాలతో ఊరేగింపుగా విచ్చేసి ప్రతిష్టాపన చేసి విశేష పూజా కార్యక్రమాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా వలస గ్రామంలో శ్రీకృష్ణ జయంతి వేడుకల సందర్భంగా స్వామివారిని ఎద్దుల బండి పై ఊరేగింపుగా గ్రామ సమీపంలోని వంకలోకి తీసుకెళ్లి యాదవ యువక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గంగా పూజ గోపూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యాదవ యువక సంఘం సభ్యులు , మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి విశేష పూజలను నిర్వహించారు . అదేవిధంగా తమ్మడేప ల్లి గొల్ల హట్టి లో కూడా కృష్ణాష్టమి వేడుకలు సందర్భంగా గంగా పూజ హోమాధి కార్యక్రమాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలు మూడు రోజులపాటు నిర్వహిం చడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



# ధనాగారంలో దర్జా దొంగ

## ఎస్బిఐ బ్యాంకును కొల్లగొట్టిన రూ12 కోట్ల దొంగతనం కేసులో దొంగ అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

### తూముకుంట ఎస్.బీ.ఐ దోపిడీ కేసులో పురోగతి – ముందే చెప్పిన నేటి దినపత్రిక సూర్య

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ధనాగారంలో దర్జా దొంగ దొంగతనాలు అతను హాబీ. కారాగారంలో కొన్నాళ్లు విశ్రమించి.. ఆపై హాయిగా బయటకు వచ్చి.. తన అనుచర గణంతో ఏదో ఒక ధనాగారానికి గండి కొట్టడం అతని లక్ష్యం. ఇలా అనేక బ్యాంకుల వద్ద రెక్కీలు నిర్వహించి.. అదును చూసుకుని దోచుకునే అతడే,,, ఆధారాలు, గుర్తించి మరోసారి కటకటాల వెనక్కి నెట్టారు అనంతపురం,సత్య సాయి జిల్లా పోలీసులు. కర్ణాటక తమిళనాడు మహారాష్ట్ర గోవా బీహార్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ.. ఇలా ఎన్నెన్నో రాష్ట్రాల పోలీసులకు మోస్ట్ వాంటెడ్ దొంగ దొరికిపోయాడు. వివరాల లోకి కెళ్తే రాష్ట్రంలో సంచలనం సృష్టించిన హిందూపురం మండలం తూముకుంట చెక్ పోస్ట్ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ చోరీ కేసులో శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు పురోగతి సాధించారు. ఈ ఘటనలో నిందితులను గుర్తించడంలో సఫలీకృతులయ్యారు. అనంతపురం డీఐజీ షిమోషీ, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న పర్యవేక్షణలో హిందూపురం డీఎస్పీ కేవీ మహేష్, సబ్ డివిజన్ లోని సీఐలు, ప్రత్యేక దర్యాప్తు బృందాలు 20 రోజులుగా కేసు విచారణలో భాగంగా పలు రాష్ట్రాలు పర్యటించారు. పాత నేరస్తులను విచారించారు. నేరస్థలములో లభించిన సాంకేతిక ఆధారాలను బట్టి హర్యానా రాష్ట్రానికి చెందిన అనిల్ కుమార్ పన్వార్, అతని సహచరులు చోరీకి పాల్పడినట్లు తెలిపారు.కేసులో ప్రధాన నిందితుడు అనిల్ కుమార్ పన్వార్ ను హర్యానా రాష్ట్రంలో అరెస్ట్ చేసి కోర్టులో శనివారం హాజరుపరిచామని డీఎస్పీ తెలియజేశారు. అయితే ఈ కేసులో ఇంకా విచారణ కొనసాగాల్సి ఉంది. కేసులో చోరీ సొత్తు ఆచూకీ తెలియరావలసి ఉంది. పూర్తి విచారణ అనంతరం త్వరలోనే మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తామని డీఎస్పీ మహేష్ వెల్లడించారు.

## భక్తులతో పోటెత్తిన పాలపాటిదిన్నె

నల్లచెరువు, మేజర్ న్యూస్ : శ్రావణ మాస నాలుగవ శనివారం సంద ర్భంగా పాలపాటి దిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం నుండి ఆలయ శుద్ధి, స్వామివారికి ప్రత్యేక అలంకరణ, అర్చ నలు, అభిషే కాలు, ఆకుపూజ, పండితుల మంత్రోచ్చారణలు, ధూప,దీప నైవేద్యాల సమర్పణ అనంతరం భక్తాదులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. వివిధ రాష్ట్రాల నుండి భక్తాదులు విచ్చేసి మొక్కు బడులు చెల్లించి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకు న్నారు. ఆలయ అభి వృద్ధి, అన్నదానం కొరకు దాతలు విరా ళాలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో భక్తాదులకు ఇటువంటి అసౌక ర్యాలు కలగకుండా



చూసుకున్నారు. పోలీసులు గట్టి బందో బస్తు నిర్వహించారు. శ్రీరామ నామ స్మరణ తో ఆలయ ప్రాంగణాలు మారు మోగాయి.



## "అధ్యక్షునిగా దిగిపోతే..
## ఆలయ సొమ్ము కాజేయాలనుకుంటున్నారు"

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడి విషయంలో కొంత మంది ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేశారని శ్రీసాయి అయ్యప్ప సేవా సమాజం అధ్యక్షుడు మణికంఠ తెలిపారు. పాతవూరు చెరువు కట్ట అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి అధ్యక్షుడు మణికంఠ మాట్లాడారు. 30 ఏళ్లుగా తన కుటుంబం కమిటీ నిబంధనల మేరకే అయ్యప్ప స్వామికి సేవ చేస్తూ వచ్చామన్నారు. తాను ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదని, ఎవరినీ చేయనివ్వనని అయ్యప్ప మీద ప్రమాణం చేసి చెప్పారు. అయ్యప్ప స్వామి మీద ప్రమాణం చేసి ప్రతి రెండు నెలలకు ఒకసారి సభ్యులతో సమావేశం నిర్వహిస్తున్నామని, అలాగే ప్రతి సంవత్సరం నిర్వహణకు సంబంధించిన ఆడిటింగ్ చేయించి ఐటీ రిటర్న్ సబ్మిట్ చేసి రిజిస్టర్ ఆఫీస్‌లో కూడా సబ్మిట్ చేస్తున్నట్లు అధ్యక్షుడు మణికంఠ చెప్పారు. అనంతరం కేరళ అయ్యప్ప స్వామి సమాజం సభ్యులు నందకుమార్ ప్రవీణ్ నాయర్ మణి, వారి సమాజ సభ్యులు 30 మంది అధ్యక్షుడు మణికంఠకు మద్దతు తెలిపారు. మణికంఠ అధ్యక్షుడిగా ఉండి నిబంధనల మేరకు అన్ని పనులు సక్రమంగా చేస్తున్నారని, ఆలయ నిర్వహణ బాధ్యత సక్రమంగా జరుగుతోందన్నారు. కొంత మంది మణికంఠ కుటుంబాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ విషయంలో చేసిన ఆరోపణలు అవాస్తవం అన్నారు. మరోసారి ఇలాంటి ఆరోపణలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## టీడీపీ మండల నాయకుల ఆత్మీయ సన్మానం




ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో రాష్ట్ర సగర(ఉప్పర) సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటర మణ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డి.వి. ఆంజనేయులు ని మర్యాద పూర్వ కముగా కలిసి పూలమాల,శాలువ తో ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమంలో మండల సింగిల్ విండ్ ప్రెసిడెంట్ తుమ్మల మహబూబ్ భాషా, మాజీ ఎంపీటీసీ గంట శ్రీనివాసులు,డీలర్ కొత్త సుధాకర్ రెడ్డి, బూత్ కన్వీనర్ ఉత్తమ రెడ్డి, ఐటీడీపీ మండల అధ్యక్షులు కుమార్ రాయల్, టీడీపీ సీనియర్ నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి గ్రామైక్య సంఘం వార్షికోత్సవ మహాసభ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండలంలోని పనికివారి పల్లి గ్రామంలో శనివారం గాయత్రి గ్రామ ఐక్య సంఘం వార్షికోత్సవ మహాసభ నిర్వహిం చారు. ఈ కార్య క్రమానికి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రవీంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమా వేశంలో ప్రార్థన పరిచ యాలు ఆహ్వానం, హాజరు, సభ్యత్వం, వాటాదనం, సంఘాలపై సమీక్ష, బ్యాంకు లింకేజీ పై సమీక్ష, శ్రీనిధి రుణా లపై సమీక్ష, రిపోర్ట్ లీడర్ల మార్పు, 11 మంది సభ్యులకు ఫేస్ ఆక్యుపంచరింగ్ గురించి వివరించారు. సమావేశంలో సిసి రత్నమయ్య, సోమశేఖర్ రెడ్డి, వివోఏలు లత, లక్ష్మి రెడ్డమ్మ, శ్యామలమ్మ, సుభద్రమ్మ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# చాగలేరులో కేబుల్ వైర్ల వరుస చోరీలు



చిలమత్తూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని చాగలేరు పంచాయతీ లో రైతుల వ్యవసాయ బోరు మోటార్ల కేబుల్ వైర్లు వరుసగా దుండగులు చోరీలకు పాల్పడుతున్నారు. వ్యవసాయ బోరు మోటర్ల వద్ద దొరికిన కాటికి దోచుకొని వెళ్ళిపోతున్నారు. బోరు మోటర్ నుంచి స్టార్టర్ వరకు కేబుల్ వైర్ ను కట్ చేసుకొని తీసుకుపోతున్నారు. పంచాయతీ పరిధిలో వారం రోజుల వ్యవధి లో ఐదు చోట్ల కేబుల్ దొంగతనం జరగడం తో రైతులు, సర్పంచు, జూనియర్ లైన్ మెన్, స్థానికులు తలపట్టు కొంటున్నారు. వారం క్రితం పోతులపల్లికి చెందిన సోము, గంగాద్రి అనే రైతుల బోర్ల కేబుల్ చోరీకి గురైంది. తరువాత పెద్దిరెడ్డిపల్లి చెందిన శంకర్ రెడ్డి బోరు కేబుల్, అదే గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన చిరంజీవి అనే రైతు స్టార్టర్ తో పాటు బాక్స్ ను దొంగలించారు. శుక్రవారం రాత్రిలో చాగలేరుకు మంచి నీటిని సరఫరా చేసే బోరుకు కేబుల్ వైర్లను దుండగులు దోచుకెళ్లారు.. ఇలా వరుసగా కేబుల్ వైర్లు దొంగతనానికి జరుగుతుండడంతో రైతులు బెంబేలెత్తుతున్నారు. ఊరు బోర్ల కేబుల్ వైర్లను దొంగలు కోసుకెళ్ళుతుండడంతో సర్పంచ్ తల పట్టుకొంటున్నారు. ముఖ్యంగా పంచాయ తీలో తన బాధ్యతలు బాగా నిర్వహిస్తాడనే పేరు ఉన్న జూనియర్ లైన్ మెన్ శ్రీనివాసు లకు ఈ సమస్య పెద్ద తల నొప్పిగా మారింది. రోజూ ఏదో ఒక బోరుబావికి సమస్య వస్తుండడం తో సరిచేయలేక ఇబ్బంది పడుతున్న ట్లు తెలుస్తోంది. పోలీసు అధికారులు స్పందించి దొంగత నాలను అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సురేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో.. గౌతు లచ్చన్న జయంతి వేడుకలు

అనంతపురం విద్య, మేజర్ న్యూస్: గౌడ ఈడిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు, బడుగు బలహీన వర్గాల పెన్నిధి సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం సురేంద్ర కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ గౌతు లచ్చన్న ఆగస్టు 16, 1909 సంవత్సరంలో బారువా గ్రామం, సోంపేట మండలం, శ్రీకాకుళం జిల్లాలో జన్మించారని, లచ్చన్న, వివి గిరి, నేతాజీ సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ తదితర అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్లారని తెలియజేశారు. తెలుగువారి రాజకీయ జీవనంలో స్వాతంత్రానికి ముందు, తరువాత ప్రభావితం చేసిన నాయకుడు లచ్చన్న అని కొనియాడారు. గౌతు లచ్చన్న రైతుల కోసం, ఓటు హక్కు లేని ప్రజల కోసం అనేక పోరాటాలు చేశారని, పలాసలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా పాల్గొని బ్రిటిష్ రాజ్‌కు వ్యతిరేకంగా చూపిన సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలు ఇచ్చిన కితాబే "సర్దార్" బిరుదని కొనియాడారు.



కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు, బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రాచర్ల హరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, లక్ష్మీనారాయణ, అనిల్, విద్యార్థి విభాగం అధ్యక్షులు కేశవ గౌడ్, యువజన నాయకులు మనోజ్ కుమార్, కోటే రామాంజి, గౌడ సంఘం నాయకులు నాయనపల్లి రాజు, నాగేశ్వరరావు, రఘురామయ్య, ఈశ్వరయ్య, రామ్మోహన్ గౌడ్, లక్ష్మీనారాయణ, నక్కల చంద్ర, ఏపీఎస్ రమేష్, సూరి, మల్లికార్జున, నారాయణస్వామి, శంకరప్ప, గురుమూర్తి, శివానంద గౌడ్, వరును, శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.